

# 4న రెండు మున్సిపల్ చైర్మన్‌ల ఎన్నికల

■ ఏర్పాట్లు పూర్తి చేయాలి ■ క్యాతనపల్లి, ఖానాపూర్‌లో ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్లు



ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 2 ఏప్రిల్ 2026 | ■ 14 పేజీలు


# ఆదిలాబాద్ రాజకీయం ఇక 'ఐదు' రెట్లు వేడి..!

11

■ పునర్విభజన సెగ.. ఉమ్మడి జిల్లాలో కొత్త పోరుకు తెర!
■ మారనున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 'మ్యాప్'.. చిగురిస్తున్న ఆశలు!
■ ఉమ్మడి ఆదిలాబాద్‌లో కొత్తగా ఐదు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ సీట్ పెరిగే ఛాన్స్
■ 2011 జనాభా లెక్కల ప్రాతిపాదికన ఏర్పాటుకు కేంద్రం కసరత్తు
■ పునర్విభజనతో పెరగనున్న నియోజకవర్గాల సంఖ్య
■ మంచిర్యాల ఎంపీ సీటు, లక్షెట్టిపేట వైభవం ■ రాజకీయ ముఖచిత్రం చేంజ్
■ ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారీగా కుదురుకోనున్న నియోజకవర్గాలు!
■ ఆశావహుల్లో అప్పుడే చిగురిస్తున్న 'కొత్త' ఆశలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

రానున్న 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడే నియోజకవర్గాలపై జోరుగా చర్చ సాగుతున్నది. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉండగా.. 50 శాతం పెంచాలన్న నిబంధన మేరకు కొత్తగా 60 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పటవుతాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అదే లెక్కన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న పది నియోజకవర్గాలకు అదనంగా ఐదు నియోజకవర్గాలు పెరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతం జనగణన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో 2011 జనాభా లెక్కల ప్రాతిపదికనే కొత్త అసెంబ్లీ స్థానాలు పెంచేందుకు కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న పది నియోజకవర్గాలతోపాటు కొత్తగా ఐదు నియోజకవర్గాలు ఏర్పడడంతోపాటు, పాత నియోజకవర్గాల రిజర్వేషన్లు(ఎస్సీ, ఎస్టీ, మహిళలు, జనరల్) స్థానాల్లో మార్పులుంటాయన్న చర్చల నేపథ్యంలో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కొత్త నియోజకవర్గం ఏర్పడిన, ఉన్న రిజర్వేషన్ మారిన ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశాలుంటాయని పలువురు నాయకులు భావిస్తున్నారు. అదే జరిగితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందన్న చర్చ నడుస్తున్నది.



14

## సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

■ ఈ నెల 6న పిప్రి గ్రామానికి ముఖ్యమంత్రి రాక ■ హెలిప్యాడ్, సభా స్థలి పరిశీలన
■ ఎండ తీవ్రత దృష్ట్యా షామియానాలు, తాగునీరు, అంబులెన్సులు సిద్ధం చేయాలి
■ డబుల్ బ్యారికేటింగ్, పకడ్బందీ పార్కింగ్ వ్యవస్థపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష
■ విధుల్లో ఉండే అధికారులకు ప్రత్యేక గుర్తింపు కార్డుల జారీ
■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ ట్రాఫిక్ నియంత్రణపై ఎస్పీ సూచనలు


బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈ నెల 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పిప్రి గ్రామంలో సీఎం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలిని పరిశీలించారు.

## అత్యాశతో జైలు పాలు

■ కూతురితో కలిసి పనిమనిషి ఘాతుకం!
■ ఇచ్చోడ టీచర్స్ కాలనీలో 10 తులాల బంగారం అపహరణ
■ కేసు ఛేదించిన పోలీసులు..
■ శుభకార్యానికి వెళ్లిన సమయం చూసి చేతివాటం
■ కుత్ర పన్ని ముందుగానే గది తలుపులు తీసిన పనిమనిషి
■ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





10




## అక్షరాలు నేర్పే చోట.. అకృత్యాల నీడలు

■ నిర్మల్ జిల్లాలోని గురుకులంలో దారుణం
■ పసివాడిపై సీనియర్ల అమానుషం..
■ నవంబర్‌లో ఘటన ఆలస్యంగా వెలుగులోకి
■ అనారోగ్యంతో బాలుడు ఆసుపత్రి పాలు
■ పురుషనాళానికి దారం కట్టి వేధింపులు
■ గురుకుల కో-ఆర్డినేటర్ విచారణ

అక్షరాల వెలుగులు పంచాల్సిన ఆ విద్యాకుసుమం.. తోటి విద్యార్థుల వికృత చేష్టలకు బలై విలవిలలాడుతోంది. క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాల్సిన గురుకులం.. 'రాక్షస కాండ'కు వేదికైంది. ఏడవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిపై 10 మంది సీనియర్లు చూపిన పాశవిక ప్రవృత్తి సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేస్తోంది. ర్యాగింగ్ పేరిట ఆ పసివాడి పురుషనాళానికి దారం కట్టి, పెన్నులతో గుచ్చి ఆ రాక్షసానందం పొందారు. నెలల తరబడి ఈ ఘోరాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నించినా, ఆ బాలుడి కన్నీటి గాధ చివరకు పోలీసు గడప తొక్కింది. చదువుల తల్లి ఒడిలో జరిగిన ఈ అరాచకంపై ఇప్పుడు జిల్లావ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.



## కలెక్టర్ వార్నింగ్

■ రెబ్బెన మండలం రాంపూర్‌లో కలెక్టర్ హరిత ఆకస్మిక దాడి
■ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లు
■ పీడీ యాక్ట్‌కు ఆదేశం ■ సంపదను దోచుకుంటే ఉపేక్షించం

## బార్‌లో కుళ్లిన చికెన్ లభ్యం..

■ ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడి ■ వరుణ్ బార్‌పై కేసు నమోదు



# అత్యాశతో జైలు పాలు

- కూతురితో కలిసి పనిమనిషి ఘాతుకం!
- ఇచ్చోడ టీచర్స్ కాలనీలో 10 తులాల బంగారం చోరీ
- కేసు ఛేదించిన పోలీసులు..
- శుభకార్యానికి వెళ్లిన సమయం చూసి చేతివాటం
- నిందితుల నుంచి పూర్తి సొత్తు స్వాధీనం
- ముందుగానే కుట్ర పన్నిన పనిమనిషి
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
అత్యాశతో ఓ పనిమనిషి తన కూతురితో కలిసి దొంగతనానికి పాల్పడిన ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. కాగా ఈ కేసులో మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు మీడియాకు ఎస్పీ వివరాలు వెల్లడించారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో నివసిస్తున్న ఉపాధ్యాయుడు పవర్ ప్రేమ్ సింగ్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును ఛేదించినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. బాధితుడు గత నెల 16న శుభకార్యానికి వెళ్లి తిరిగి వచ్చిన ఆయన బంగారం, వెండిని ఇంట్లోనే భద్రపరిచారు. ఈ పరిస్థితిని గమనించిన పనిమనిషి దేవల లక్ష్మి, తన కూతురితో కలిసి ముందుగానే కుట్ర పన్ని, ఇంటి వెనుక గది తలుపును గడియ పెట్టకుండా ఉంచింది. ఇంటి యజమానులు లేని సమయాన్ని అదునుగా చేసుకుని 18న 10 తులాల బంగారం, వెండిని అపహరించారన్నారు.

**దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు..**
దీంతో బాధితులకు వెంటనే అనుమానం రాకపోవడంతో ఘటన ఆలస్యంగా బయటపడిందని తెలిపారు. ఈనెల 26న మరో శుభకార్యానికి వెళ్లే సందర్భంలో నగలు కనిపించకపోవడంతో, బాధితులు 27న ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు అని తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించడం జరిగిందని పేర్కొన్నాడు. తల్లి అత్యాశతో కూతురితో కలిసి దొంగతనానికి పాల్పడిందని తెలిపారు. దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో బుధవారం ఇచ్చోడ పట్టణంలో వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. వారి వద్ద నుంచి దొంగలించిన మొత్తం సొత్తును తిరిగి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ బండారి రాజు,ఎస్ఐ రమేష్,సిబ్బంది రుక్మారెడ్డిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



### మామడ ఎస్సైగా
## హనుమండ్లు బాధ్యతల స్వీకరణ

**మామడ, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
మామడ నూతన ఎస్సైగా హనుమండ్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన అశోక్ ఏసిబి అధికారులకు పట్టు పడడంతో, నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి హనుమండ్లు బదిలీపై మామడ కు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మామడాలో భీమ్ దీక్షలు

**మామడ, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
మామడ మండల కేంద్రంలో బుధవారం బుద్ధ విహార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భీమ్ దీక్షలు చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భీమ్ దీక్షలు యొక్క ప్రాధాన్యతను ఆ సంఘం నాయకులు వెంకటస్వామి రంజిత్ వివరించారు.



# నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**ఉట్నూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు, సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉట్నూర్ మండల కేంద్రంలో ఐటీడీఏ కార్యాలయం ముందర బ్లాక్ డే సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందనీ ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికులు తమకు అందే హక్కులన్నీ కోల్పోతారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బ్లాక్ డే ను నిర్వహిస్తున్నామన్నారు. కార్మికులు కోరే గొంతమ్మ కోరికలు కావనీ, కనీస వేతనం 26వేల రూపాయలు అందించి, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కలిపించి, కార్మికుల ఇతర డిమాండ్స్ అన్నిటినీ పరిష్కారం చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ని రద్దు చేసి, విద్యుత్ సవరణ బిల్లు 2022 బిల్లును సైతం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రద్దు చేయని యెడల రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి రత్నమాల, అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ముక్త, స్వర్ణలత, మండల నాయకులు పార్వతి, రేణుక, లక్ష్మి, సురేఖ, పద్మ, కళావతి, జయ, గ్రామ పంచాయతీ యూనియన్ ఉట్నూర్ మండల కార్యదర్శి ఆత్రం సుందర్, మండల నాయకులు పూర్కా ప్రభు, భరత్ తదితరులు పాల్గొన్నారు.




## హిందూ మహా సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి ఆహ్వానం

**కుభీర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని శ్రీ విట్టలేశ్వరాలయంలో ఈనెల 7వ తేదీన నిర్వహించే హిందూ మహాసమ్మేళనానికి హాజరు కావాల్సిందిగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విట్టల్ రెడ్డిని బుధవారం దేగాంలోని ఆయన నివాసంలో కుభీర్ సర్పంచ్ కందూరి సాయినాథ్, మాజీ సర్పంచ్ పానాజీ విజయ్ కుమార్ కమిటీ సభ్యులు ఆయన్ను కలిసి ఆహ్వానించింది. ఈ సమ్మేళనానికి భువనేశ్వరి పీఠాధిపతులు కమలానంద భారతి, ప్రధాన వక్తగా రాజుల్వార్ దిగంబర్ లు విచ్చేయుచున్నారని తెలిపారు. ముందుగా గోమాత పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం హనుమాన్ చాలీసా, పారాయణ, సామూహిక కుంకుమార్చన అనంతరం జరిగే కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించనున్నారని తెలిపారు.





### అమరవీరుల సాక్షిగా
## ఆదివాసీల పోరుకేక

- ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభం
- 1/70 చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్
- ఎస్టీ జాబితా నుంచి వలస లంబాడాలను తొలగించాలని గర్జన
- ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ఆదివాసీ సంఘాల హెచ్చరిక
- ఏప్రిల్ 20 వరకు కొనసాగనున్న నిరసన దీక్షలు
- తరలివచ్చిన ఆదివాసీ నేతలు

**ఇంద్రవెల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీలు తమ హక్కుల సాధనకై మళ్ళీ పోరుబాట పట్టారు.ఇంద్రవెల్లి అమర వీరులను స్ఫూర్తిగా తీసుకొని పోరుకు సమర శంఖం పూరించారు.ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద బుధవారం ఆదివాసీలు రాజ్యాంగంలో పొందుపరిచిన తమ చట్టాలను రక్షించి, వాటిని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోరుకు సిద్ధమయ్యారు.ముందుగా అమర వీరుల స్తూపానికి నివాళులు అర్పించి, రిలే నిరహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో విచ్చల విడిగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ... చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్యాంగంలోపొందుపర్చిన 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్టీ జాబితా నుండి వలస లంబాడాలను తొలిగించాలన్నారు. రిలే నిరహార దీక్షలు ఏప్రిల్ 1 నుండి 20తేదీ వరకు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్, రాష్ట్ర నాయకుడు పుర్క బాపురావు, జిల్లా అధ్యక్షుడు పెంధోర్ దాదిరావు, రగల్ జెండా కమిటీ చైర్మన్ మెస్రం నాగనాథ్,మాజీ ఎంపీపీ కనక తుకారాం,తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పుర్క చిత్రు,ఆదివాసీ సంఘాల నాయకులు ఆర్క ఖమ్ము, రాందాస్, భారత్, పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

**తాండూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాలను సవరించాలని సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్త బ్లాక్ డే నిరసనలలో భాగంగా మండల కేంద్రం ఐబీలో నాయకులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దాగం రాజారాం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం తెచ్చిన ఈ కోడ్‌లతో సమ్మె చేసే హక్కును, పని గంటలను, సామాజిక భద్రతను దెబ్బతీస్తాయని ఆరోపించారు. విద్యుత్ సవరణ చట్టం 2025, వీబీజీ..రామ్ జీ చట్టం, విత్తన నల్ల చట్టాల సవరణ బిల్లు, ఎల్‌ఐసీలో వంద శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకార నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, కార్మిక, ప్రజా, రైతు, వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని కట్టు బానిసలుగా చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కే లీలారాణి, సత్యవతి, కె విజయలక్ష్మి, విజయలక్ష్మి, విజయలక్ష్మి, సుజాత, లీలారాణి, మగ్దూం, కార్మికులు పాల్గొన్నారు.



## ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

# మహిళలకు శిక్షణతో చేయూత







- పెర్కపల్లిలో కుట్టు మిషన్ల శిక్షణ ప్రారంభం
- స్వయం సహాయక సంఘాలను ఎంఎస్ఎంఈలుగా మార్చేందుకు చర్యలు
- మార్కెటింగ్ రంగాల్లో 15 రోజుల పాటు శిక్షణ
- ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం
- విద్యార్థుల దుస్తుల తయారీలో మహిళా సంఘాల కృషిపై మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ప్రశంసలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రాంప్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘాలు, స్టార్టప్ లను ఎం ఎస్ ఎం ఈ లుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు వివిధ వ్యాపారాలు చేసేందుకుగాను రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబ పోషణకు కృషి చేయాలని తెలిపారు. ఎంచుకున్న రంగంలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు విద్యార్థుల దుస్తుల తయారీకి అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో అందించారని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ కార్యక్రమంలో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహకంలో భాగంగా రాంప్ పథకంలో ఎం ఎస్ ఎం ఈ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ సంయుక్తంగా రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కృషి చేస్తున్నాయని తెలిపారు. 1 వేయి 500 స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళల నేతృత్వంలో ఉన్న 500 అంకుర సంస్థల అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ 15 రోజుల పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం గెలిచింది.. రైతు కంట వెలుగు నిండింది

- ఐదేళ్లుగా వసూలు కాని రూ. 8 లక్షల బకాయి
- ఎస్పీ చొరవతో బాధితులకు చేరాయి



**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం):**
నమ్మకంతో అప్పు ఇచ్చి, ఏళ్ల తరబడి తిరుగుతున్నా అందని సొమ్మును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చొరవతో తిరిగి లభించాయి. ఐదు సంవత్సరాలుగా అగమ్యగోచరంగా మారిన తమ సమస్యను 'ప్రజావాణి' వేదికగా ఎస్పీకి విన్నవించుకోగా, ఆయన ఆదేశాలతో పోలీసులు స్పందించి రూ. 8లక్షల నగదును బాధితులకు అందేలా చేశారు. బజార్హత్నూర్ మండలం చందు నాయక్ తండాకు చెందిన ఏఈఓ రాజేశ్వర్‌తో పాటు రైతులు రబ్డే రవి, పద్వల్ కవీందర్‌లు గతంలో బోథ్ మండలంలో పని చేసిన అగ్రికల్చర్ ఏవో ద్యాగాల భాస్కర్‌కు అత్యవసర పరిస్థితుల్లో ఐదేళ్ల క్రితం రూ. 8 లక్షల అప్పు ఇచ్చారు. అయితే, ఆ తర్వాత ఆ సొమ్మును తిరిగి అడగగా సదరు వ్యక్తి కాలయాపన చేస్తూ వచ్చారు. ఎన్నిసార్లు అడిగినా ఫలితం లేకపోవడంతో చేసేదేమీ లేక బాధితులు గత జనవరిలో జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల రోజు' (ప్రజావాణి)లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. బాధితుల సమస్యను సావధానంగా విన్న ఎస్పీ, ఈ విషయాన్ని సామరస్యంగా పరిష్కరించాలని బోథ్ సీఐ డి. గురుస్వామిని ఆదేశించారు. దీంతో సీఐ అప్పు తీసుకున్న వ్యక్తిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. బాధితుల సొమ్మును వెంటనే చెల్లించాలని సూచించడంతో, సదరు వ్యక్తి రెండు నెలల గడువు కోరారు. ఇచ్చిన మాట ప్రకారం మార్చి 30న రూ. 8 లక్షల పూర్తి సొమ్మును బాధితులకు అందజేశారు. తిరిగి రావనుకున్న తమ కష్టార్జితం చేతికందడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌ను కలిసి సత్కరించారు. తమ సమస్యను పరిష్కరించి ఆదుకున్నందుకు "ఎస్పీ సార్‌కు వందనాలు" అంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్యల పరిష్కారంలో పోలీసులు చూపే ఇలాంటి చొరవ సామాన్యుల్లో నమ్మకాన్ని పెంచుతుందన్నారు.



## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

# చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**జన్నారం, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల లోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు బొజ్జు పటేల్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ నిర్వహించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల కోసమే పని చేసే ప్రభుత్వమని అన్నారు ఇంట్లో ఆడబిడ్డ పెళ్లికి ఒక మేనమామ లాగా తమ వంతు ప్రభుత్వం సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందని లబ్ధిదారులు కళ్ళల్లో నీళ్లు చిమ్మర్చుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎమ్మార్వో రామ్మోహన్ ఎంపీడీవో ఉమర్ షరీఫ్ మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ మేకల మాణిక్యం మోహన్ రెడ్డి ఇసాక్ ముత్యం సతీష్ పసివుల్లా రఫీ ఉల్లా ముత్యం సతీష్ చింతల పల్లె సర్పంచ్ పంజాల సురేష్ కొత్తపేట సర్పంచ్ దినేష్ పవర్ మామిడిపల్లి ఇందయ్య ముత్యం రాజన్న కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు టీకాలు

**వాంకిడి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సతీష్, ఉపసర్పంచ్ దీపక్ ముండేలు ప్రారంభించారు. వర్షాకాలం వాతావరణ మార్పుల నేపథ్యంలో పశువులకు సోకే గాలికుంటు నివారణపై రైతులు, పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య అధికారి శరణ్య, రాజు, గణపతి లాలాజీ పాల్గొన్నారు.

# జన్నారం మండలానికి 5 పవర్ టిల్లర్ల మంజూరు

### లబ్ధిదారులను అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**జన్నారం, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 5 పవర్ టిల్లర్లను రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా జన్నారం మండలానికి మంజూరు అయిన 5 పవర్ టిల్లర్లను ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ రైతులకు పంపిణీ చేయటం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు ఒక యూనిట్ ఖర్చు 2,43,000 ఉండగా ప్రభుత్వం 1,20,000 సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. జన్నారం మండలంలోని వివిధ గ్రామాల రైతులు కోట శంకర్, కొండపర్తి అంజవ్వ, దుర్గం రాజు, సంతపురీ ఇందురు, కోట కిషన్‌లకుఇట్టి పవర్ టిల్లర్లు మంజూరవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ. మేకల మాణిక్యం మోహన్ రెడ్డి ఇసాక్ జక్కు భూమేష్ నందు నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్ హనుమంతరావు వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికుల అవసరాల మేరకు బస్సులు

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రీజియన్లు అన్ని డిపోల పరిధిలో ప్రయాణికులకు అనుకూలంగా టీజీ ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు ఆర్ఎం భానుప్రసాద్ అన్నారు. బుధవారం నిర్మల్ డిపోను ఆకస్మికంగా సందర్శించి ప్రజా రవాణా పై సంబంధిత వివరాలను డీఎం పండరిని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ డిపోలో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ బస్సులు పెంచవలసిన అవసరం గుర్తించారు. యాత్రనందం సర్వీసుల ద్వారా భక్తులకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత పథకం అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం పండరీ. అధికారులు హర్ష రామయ్య రాజశేఖర్ నవీన్ రమణ తదితరులు పాల్గొన్నారు.





## ఒకే చోట అన్ని వైద్య పరీక్షలు

# దివ్యాంగుల కష్టాలకు చెక్



- రిమ్స్ క్రిటికల్ కేర్ సెంటర్‌లో అత్యాధునిక పరికరాలతో కూడిన కేంద్రం ప్రారంభం
- సర్టిఫికెట్ల కోసం ఇక తిప్పలు తప్పినట్టే
- నిపుణులైన వైద్యులతో పరీక్షల నిర్వహణ...
- దివ్యాంగుల సౌకర్యార్థం తాగునీరు, వెయిటింగ్ హాల్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పన
- త్వరితగతిన పరీక్షలు పూర్తి చేసి సర్టిఫికెట్లు జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

దివ్యాంగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం మరో కీలక ముందడుగు వేసింది. జిల్లాలోని దివ్యాంగులు తమ వైకల్యాన్ని నిర్ధారించుకునేందుకు సౌకర్యం కల్పిస్తూ, రిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'వైకల్యం మూల్యాంకన కేంద్రం'ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు వైకల్య నిర్ధారణ పత్రాల కోసం దివ్యాంగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పుడు రిమ్స్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య పరీక్షలు ఒకే చోట సులభంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో నిపుణులైన వైద్య బృందం సేవలు అందించడమే కాకుండా, అవసరమైన ఆధునిక పరికరాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం తాగునీరు, వేచి ఉండే గదులు వంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించామని వివరించారు. జిల్లాలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని యూడిఐడీ కార్డులు పొందడం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిని సులభంగా పొందాలని కలెక్టర్ సూచించారు. కేంద్రానికి వచ్చే వారికి ఎటు వంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పరీక్షలు నిర్వహించి సర్టిఫికేట్లు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి మిల్కా, పీడీ రవీందర్ రాథోడ్, హైదరాబాద్ ప్రతినిధి, మెడికల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. దీపక్ పుష్కర్, వికలాంగుల యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



- 4న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక
- ఎటువంటి పొరపాట్లకు తావివ్వొద్దు
- నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**ఖానాపూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ఈనెల నాలుగవ తేదీన (శనివారం) ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లకు పార్టీల వారిగా సీటింగ్ ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని వివరించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి, తొలిసారి ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చినందున అదనపు కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు శాలువాతో సన్మానించారు. సమావేశంలో సీపీవో జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## కామగిరిలో వైభవంగా

# 'ఇందిరమ్మ' గృహ ప్రవేశం

**ముఖ్య అతిథిగా హాజరై ఇళ్లను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా**

**అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఇచ్చోడ, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు కారదరపు పల్లవి, విశాల్ నూతనంగా నిర్మించుకున్న ఇళ్ల గృహప్రవేశ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఇళ్లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలు వారి జీవనోపాధిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపీడీవో రవీందర్, ఎంఆర్ఐ ఇమ్రాన్ ఖాన్, ఏఈ హర్ష, జీపీఓ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ సుప్రియ కలెక్టర్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా బీసీ అభివృద్ధి అధికారిగా

# సోనియా బాధ్యతల స్వీకరణ

**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం):**

ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల (బీసీ) అభివృద్ధి అధికారిగా ధారావత్ సోనియా బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సోనియాను కలెక్టర్ అభినందించారు. అనంతరం జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ద్వారా కొనసాగుతున్న కార్యకలాపాలపై ఆయన ప్రాథమికంగా చర్చించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని బీసీ వర్గాల అభ్యున్నతికి, ప్రభుత్వ పథకాల పకడ్బందీ అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 న డా.బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి, 14 న డా.బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ, వారి సేవలను భావితరాలకు చాటిచెప్పేలా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. మహనీయుల జీవిత చరిత్రను ప్రతిబింబించేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకలు జరిగే ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్ దీపాలు, కలర్ పెయింటింగ్ వంటి పనులను మున్సిపల్ శాఖ తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతి గృహాల విద్యార్థులతో పాటు వార్డెన్లు తప్పనిసరిగా వేడుకల్లో పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థులలో మహనీయుల సిద్ధాంతాల పట్ల అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, టాప్-3 విజేతలకు భారత



రాజ్యాంగం, మహనీయుల తత్వశాస్త్రం గురించిన పుస్తకాలను బహుమతులుగా అందజేయడం జరుగుతుందన్నారు. వేడుకల సందర్భంగా నిర్వహించే ర్యాలీలు, మైక్ సెట్ల వినియోగం విషయంలో ముందుస్తుగా సంబంధిత అనుమతులు తీసుకోవాలని సూచించారు. ర్యాలీ మార్గాలు, సమయాలను పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ జయంతి వేడుకలను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, మున్సిపల్ ద్వారా జయంతి వేడుకల నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో జయంతి వేడుకలు విజయవంతం చేయాలని, మున్సిపల్ శాఖ ద్వారా శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ దీపాలంకరణ, ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ వివరించారు. కుల సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ల చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సునీత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన నిర్మల్ ఎస్పీ.. కాంగ్రెస్ నేతల ఘన సన్మానం

- 'పోలీస్ అక్క'కు 'స్కోప్' అవార్డు రావడం జిల్లాకే గర్వకారణం: శ్రీహరి రావు
- ఎస్పీ జానకి షర్మిల సేవలను కొనియాడిన నేతలు

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం):** శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతలోనూ తనదైన ముద్ర వేసి, జాతీయ స్థాయిలో నిర్మల్ జిల్లా పేరును మారుమోగించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఆమె చేపట్టిన 'పోలీస్ అక్క' కార్యక్రమానికి ప్రతిష్టాత్మకమైన 'స్కోప్' అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గ నేతలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జానకి షర్మిల వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు చేరువయ్యారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఆమె ప్రారంభించిన 'పోలీస్ అక్క' కార్యక్రమం విశేష ఆదరణ పొందింది. ఆపదలో ఉన్న మహిళలకు భరోసా కల్పించడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించింది. ఈ సేవలను గుర్తించిన జాతీయ స్థాయి సంస్థ, ఆమెకు ప్రతిష్టాత్మక 'స్కోప్' అవార్డును ప్రకటించింది. ఈ విజయం జిల్లా పోలీస్ యంత్రాంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. బుధవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీహరి రావు ఆధ్వర్యంలో నేతలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి, పూలమొక్కను అందజేశారు. అనంతరం శ్రీహరి రావు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, బాధితుల పట్ల మానవీయ కోణంలో స్పందించే గుణం ఎస్పీ గారికి ఉందని కొనియాడారు. జిల్లాలో మహిళల భద్రతకు ఆమె తీసుకుంటున్న చర్యలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. భీమ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొట్టె శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ



నాయకత్వంలో జిల్లాలో అక్రమ దందాలకు అడ్డుకట్ట పడటంతో పాటు, ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరిగిందని వారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో జిల్లాను నేరరహితంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.



# మంట పుట్టిస్తున్న నిరీక్షణ

**తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో జనం**

**వంట గ్యాస్ కోసం రోడ్డుపైనే పడిగాపులు..**

**వాంకిడి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు పడుతున్న ఇబ్బందులు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. స్థానిక హెచ్‌పీ గ్యాస్ కార్యాలయం ముందు నిత్యం కనిపిస్తున్న క్యూలు ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తున్నాయి. తెల్లవారుజాము నుంచే వినియోగదారులు సిలిండర్ల కోసం వరుసగా నిలబడి, చేతుల్లో టోకెన్‌లు పట్టుకుని గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ సమయానికి సరఫరా జరగకపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ కోసం కార్యాలయానికి వెళ్లి, సిలిండర్లు అందక ఖాళీ చేతులతో తిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. సరఫరాలో జాప్యం కారణంగా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ, గంటల తరబడి వేచి ఉండడం వల్ల తమ రోజు వారీ పనులు అస్తవ్యస్తమవు తున్నాయని చెబుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించి గ్యాస్ సరఫరా వ్యవస్థను మెరుగు పరచాలని మండల వాసులు కోరుతున్నారు.

# జిల్లా మహిళా సంఘాలకు అవార్డులు లభించడం గర్వకారణం

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లా మహిళా సంఘాలకు ఇటీవలి రాష్ట్ర స్థాయి అవార్డులు లభించినందుకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్‌ను ఆ శాఖ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించి, అభినందించారు. అధికారులు, సిబ్బంది చేసిన కృషి గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడపాలని అన్నారు. అవార్డులు సాధించేలా ప్రోత్సహించినందుకు కలెక్టర్ కు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

# నిర్దేశిత ప్రణాళిక ప్రకారం సాగాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్దేశిత ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రేపటి రోజున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గ్రామ, వార్డు సభలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ గ్రామ సభల్లో భాగంగా, ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వివిధ పథకాల రూపాలలో లబ్ధి పొందిన వారి వివరాలు వెల్లడించాలని చెప్పారు. గ్రామ సభలకు హాజరయ్యే వారికి అవసరమగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున నిర్ణీత సమయంలో గ్రామ సభలను ముగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జనగణన-2027 సన్నాహకాలను

# సమర్థవంతంగా నిర్వహించాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

జనగణన–2027 సన్నాహకాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది వంటిదని, అందువల్ల ప్రతి దశను కచ్చితంగా, సమయపాలనతో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గృహ సముదాయాల గుర్తింపు (హౌజ్ లిస్టింగ్), బ్లాకుల విభజన, డేటా నమోదు వంటి అంశాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించడంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని తెలిపారు. సాంకేతిక వేదికల వినియోగంలో అధికారులు నైపుణ్యం సాధించి, సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. జనగణన పనుల్లో సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, తహసీల్దార్లు తమ పరిధిలోని సిబ్బందిని సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి దశలో పురోగతిని పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సెంటర్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటర్ కమిటీ, లుంబిని దీక్షభూమి అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో సెంటర్ కమిటీ ఎన్నికల ప్రక్రియను ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గం పదవీకాలం ముగిసి మూడవ సంవత్సరం కొనసాగుతున్న నేపథ్యంలో కొన్ని అనివార్య కారణాల వల్ల ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించలేకపోయామని కమిటీ ప్రతినిధులు తెలిపారు. సెంటర్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించేందుకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాల 69 గ్రామాల బౌద్ధ బంధువులు, గ్రామాల అధ్యక్షులు, సమాజ పెద్దలు ఈ ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



- రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్
- పోలీసుల ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో జ ఆటో, ట్రాలీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆటో, ట్రాలీ డ్రైవర్లు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనాల్లో అధిక లోడ్‌తో ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించిన ఆయన, జాతీయ రహదారులపై హెవీలోడ్‌తో ప్రయాణించవద్దని స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రత కోసం అనుమతించిన పరిమితిలోనే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. అలాగే వాహనాల ఫిట్‌నెస్, బ్రేకులు, లైట్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం తనిఖీ చేసుకోవాలని తెలిపారు. రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ స్టికర్లు, లైట్లు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఆకస్మికంగా ఆపడం, వేగంగా మలుపులు తిప్పడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటికోర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్లు కమలాకర్, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

**మంచిర్యాల, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా బుధవారం రాత్రి మంచిర్యాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సీపీ ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ శాఖ ఉద్యోగికి గాయాలు



**ఉట్నూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పులిమడుగు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విధ్యుత్ శాఖ ఉదోగి లకావత్ నందు తీవ్రంగా గాయపడ్డారు. విధినిర్వహణలో భాగంగా రెవెన్యూ కలెక్షన్ ఉట్నూరు ఇఆర్ఓ ఆఫీస్‌కు ఇవ్వడానికి బైక్‌పై వచ్చే సమయంలోపులిమడుగు క్రాసింగ్ వద్ద ఆకస్మాత్తుగా పందుల గుంపు అడ్డురావడంతో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆయన కాలుకు ప్యాక్చర్ అయింది. క్షతగాత్రున్ని ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలించారు. డివిజనల్ ఇంజినీర్ రామసు బ్బారెడ్డి ఏడిఈ రోహిదాస్, ఆయన్ను పరమార్శించారు.

## దేశీదారు విక్రేత అరెస్టు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ ఎక్సైజ్ సీఐ విజయేందర్ తెలిపిన వివరాల ప్రకారం, కుచులాపూర్ గ్రామంలో గురువారం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కంపల్లి రవీందర్ అనే వ్యక్తి వద్ద దేశి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. దేశి మద్యం రవాణా లేదా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ రూరల్ మండలం వెంగ్వపేట్ గ్రామ శివారులోని నల్లగుట్ట సమీపంలో అపస్మారకస్థితిలో కనిపించిన గుర్తుతెలియని వ్యక్తి, చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మృతి చెందాడు. సుమారు 30-35 సంవత్సరాలుంటాయన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లింబాద్రి తెలిపారు.

# విధులు సక్రమంగా నిర్వర్తించాలి

**సిర్పూర్ (టి), ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

విధులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ కె హరిత అధికారులకు సూచించారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపా లన పాటించకపోవడంతో వివరాలు అడిగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అన్ని వార్డులను కలియ తిరిగి వివరాలను అడిగి తెలుసుకు న్నారు. సిబ్బంది అందరు 9.30 గంటలకే ఆసుపత్రికి వచ్చి అందరి సెల్ఫీ ఫొటో దిగి తమకు పంపించాలని ఆదేశించారు. సమయపాలన పాటించని వారిపై డీఎంహెచ్‌వోతో ఫోన్‌లో మాట్లాడి వారిపై చర్యలు



తీసు కోవాలని సూచించారు. ఎంతటి వారైనా విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. అనంతరం మందుల స్టాక్ గదిని పరిశీలించి వివరాలు తెలుసుకు న్నారు. అలాగే ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రోగుల తో వివరాలు తెలుసుకున్నారు. ఎంపీడీవో సత్యనారాయ ణ, ఈవో తిరుపతి, సర్పంచ్ నాగమణి, డాక్టర్ అనూష, డాక్టర్ స్వరూప్, హెడ్ నర్సు షభానా, ఏఎన్ఎంలు, సిబ్బంది ఉన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను, హాజరు పట్టికలను పరిశీలించారు. తహసీల్దార్ రహీముద్దీన్‌తో మాట్లాడు తూ భూభారతి, రెవెన్యూ సదస్సు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్‌లు, విద్యార్థులకు సర్టిఫికేట్లను 24 గంటలలోపే ఇవ్వాలని సూచించారు. గ్రామసభలను అన్ని గ్రామపంచాయతీల్లో విజయవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## బార్‌లో కుళ్ళిన చికెన్.. కేసు నమోదు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లోని వరుణ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రత్యూష తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిచెన్‌లో కుళ్ళిన చికెన్‌ను గుర్తించారు. చికెన్‌ను ఫ్రిజ్‌లో పెట్టి వేడి చేసి ఇస్తున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. నిషేధిత ఫుడ్ కలర్స్ వాడకం, కాలం చెల్లిన సాస్‌లు, లేబుల్ లేని 8 కిలోల జీడిపప్పును సీజ్ చేశారు. కుళ్ళిన చికెన్ గుర్తించి, శాంపిల్స్ సేకరించి రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు.



## కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు



**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా అభివృద్ధిపై ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. బాసర నుండి భైంసా వరకు జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించాలని, బాసర గోదావరి వంతెనపై రక్షణ కంచె ఏర్పాటు చేయాలని వారు కోరారు. బాసర- మహూర్ రహదారి పనులు ప్రధాని వద్ద ఉన్నాయని, నిధులు మంజూరు చేస్తామని మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు.

## చెరువు పక్కన రోడ్డా? రోడ్డుపైనే చెరువా?



**బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ఒకవైపు సింగరేణి బొగ్గు గనులు, మరోవైపు వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీ. కానీ, బెల్లంపల్లి పట్టణంలోని ప్రధాన ప్రాంతమైన పోషమ్మ చెరువు వద్ద ఉన్న రహదారి పరిస్థితి మాత్రం దశాబ్దాల వెనక్కి వెళ్ళినట్లు కనిపిస్తోంది. చిన్నపాటి వర్షం కురిసినా చాలు, ఈ రహదారి చెరువును తలపిస్తూ ప్రయాణికులకు చుక్కలు చూపిస్తోంది.

**ప్రయాణికుల అవస్థలు - దారి పొడవునా గుంతలే**

ఈ రహదారి కేవలం పట్టణవాసులకే కాకుండా, చుట్టుపక్కల ఉన్న 3-4 గ్రామాల ప్రజలకు, అలాగే కాశిరెడ్డిపల్లి వైపు వెళ్లే వారికి ప్రధాన కూడలి. అంతేకాకుండా, ఆధ్యాత్మికంగా ఎంతో పేరుగాంచిన సాయిబాబా గుడి, శివాలయం మరియు మున్సిపల్ హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లాలన్నా ఇదే దారి గతి. వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి, నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

**నిర్లక్ష్యపు సింగరేణి. పట్టని మున్సిపాలిటీ**

ఈ ప్రాంతం సింగరేణి యాజమాన్యం పరిధిలో ఉండటంతో తాము ఏమీ చేయలేమని మున్సిపాలిటీ వారు, తమకు సంబంధం లేదన్నట్లుగా సింగరేణి అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యతలను నెట్టేసుకుంటున్నారు. వినాయక చవితి, దసరా, బతుకమ్మ వంటి పండుగలు వచ్చినప్పుడు మాత్రం హడావిడిగా రోడ్డుకు ఇరుపక్కల మట్టి పోసి, రోడ్డును మరింత లోతు చేసి వదిలేస్తున్నారు. దీనివల్ల సమస్య పరిష్కారం కాకపోగా, వర్షం పడినప్పుడు ఆ మట్టి బురదగా మారి వాహనాలు జారిపోయేలా చేస్తోంది. ప్రజలు ఇంతలా ఇబ్బంది పడుతున్నా అటు ప్రభుత్వం గానీ, ఇటు సింగరేణి యంత్రాంగం గానీ స్పందించకపోవడం గమనార్హం. స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన కొందరు విలేకరులు కూడా ఈ విషయంపై మౌనం వహించడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు మరియు మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో స్పందించి, పోషమ్మ చెరువు రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలి. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, నాణ్యమైన సి.సి. రోడ్డు నిర్మించాలి.

## అధికారుల నివాస గృహాలను త్వరగా పూర్తిచేయండి


**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మిస్తున్న అధికారుల నివాస సముదాయాన్ని కలెక్టర్ కె హరి త పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యతను పురోగ తిని సమీక్షించారు. నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారుల నివాసా లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగ కుండా చూడడంతో పాటు జిల్లా అధికారలకు నివాస యోగ్యంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశిం చారు. ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, కలెక్టరేట్ ఏవో కిరణ్ ఉన్నారు.

## కారు బోల్తా.. ఒకరికి తీవ్ర గాయాలు

**మామడ, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా మామడ మండలం కేంద్రంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఖానాపూర్ శివాజీ నగర్ కు చెందిన ఎలగందుల శ్రీనివాస్ (59) కు కాలుకు తీవ్ర గాయాలై, చేయి విరిగింది. ప్రవీణ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కు కాల్ చేయగా, పైలెట్ ఆఫీస్ వీజు సురేష్ సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి



**మంచిర్యాల, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం తీసు కువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని బస్టాండ్ సెంటర్‌లో కేం ద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కార్పోరేట్‌లకు అనుకూలంగా కోడ్‌లను తీసుకురావడం దేశ కార్మి క వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకేనని పేర్కొన్నారు. పంచాయతీ, భవ న నిర్మాణం, ఆశాలు, మున్సిపాలిటీ వర్కర్లు, అంగన్‌వాడీ తదితర సంఘ టిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తూ పోరాడి సాధించుకున్న 44 చట్టాల ను నాలుగు కోడ్‌లుగా మార్చడం సరైంది కాదన్నారు. వెంటనే ఈ కోడ్‌ల ను రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ కుమార్, మల్లన్న, దేవి సత్యం, అరుణ, సురేందర్, సారయ్య, సమ్మన్న, సత్య నారాయణ పాల్గొన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ నాయకులు నల్లబ్యాడ్జీలు ధ రించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు కార్మికుల జీవితాలను నాశనం చేసే విధంగా ఉన్నాయన్నారు. వెంటనే ఈ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలన్నారు. ర

# పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

బీజేపీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు సూచించారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతుల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్‌ఐఆర్ కార్యక్రమంలో ప్రతి బూత్‌లో బీఎల్‌ఏలను నియమించి ఓటరు మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన బీజేపీ సీనియర్ నాయకులు బోనగిరి సతీష్‌బాబును పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్‌బాబు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావు, నాయకులు మల్లికార్జున్, విజయ్, శ్రీనివాస్, అనిత, కృష్ణకుమారి, విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు.





# బాలికల ఆశ్రమ పాఠశాల తనిఖీ

## పరిశీలించిన డీడీ రమాదేవి, జీసీడీవో శకుంతల

**బెజ్జూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం డిడి రమాదేవి, జిసిడిఓ శకుంతల సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణులు అయ్యే విధంగా పరీక్షలకు సన్నద్ధులు కావాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి పలు సూచనలు చేశారు.భోజనంలో మెను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వార్డెన్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు మారుతాయి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**రెబ్బెన, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని గోలేటి సీహెచ్‌పీలో హెచ్‌ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించిన బుధవారం నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి 60 కోట్ల సంఘటిత, అసంఘటిత కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆరీఫ్, ఉమామహేశ్వర్, బాలేష్, దీపక్‌రాజ్, రాజేష్, పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. నాయకులు ఉపేందర్, రమేష్, దేవాజీ, ప్రవీణ్, నర్సయ్య, పాల్గొన్నారు.

# బెజ్జూర్ పశువైద్యాధికారిగా లక్ష్మీనారాయణ



**బెజ్జూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో నూతన పశువైద్యాధికారిగా లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా పశు వైద్యాధికారి పోస్టు ఖాళీ ఉండటంతో పశుపోషకులు ఇబ్బందులు పడ్డారు. ఉట్నూరుకు చెందిన పశువైద్యాధికారి లక్ష్మీనారాయణ గతంలో వేరే రాష్ట్రంలో విధులు నిర్వహించి మండల కేంద్రానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

# జనాభా లెక్కలను పకడ్బందీగా చేపట్టాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో జనాభా లెక్కలు-2027 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మూడు రోజులుగా ఫీల్డ్ ట్రైనర్లకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలస్థాయి గణికులు శిక్షణ ఇచ్చేందుకు ప్రతీ మండలం నుంచి ఒకరి చొప్పున ఫీల్డ్ ట్రైనర్లను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చామన్నారు. జనాభా లెక్క సేకరణలో అనుసరించాల్సిన పద్ధతులు, సాంకేతిక అంశాలపై ఫీల్డ్ ట్రైనర్లకు పూర్తి స్థాయి అవగాహన కల్పించామన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**జన్నారం, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లబ్ధిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం వరమని, పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాదితులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య



**మందమర్రి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య సూచించారు. ఏప్రిల్ 4, 2026న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికల దృష్ట్యా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం, ఎన్నికల వేదికలను స్థానిక ఏసీపీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు, సమావేశ మందిరంలో సక్రమంగా అమరికలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలి..**

ఎన్నికల సజావుగా జరిగేలా వేదిక, మైక్ వ్యవస్థ, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అసిస్టెంట్ ఇంజనీర్‌కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తూ, ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్‌ను సక్రమంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఏసీపీ, సీఐలు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌కు ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ రమేష్, తహసీల్దార్ సతీష్ కుమార్, ఎస్సైలు శ్రీధర్, నరేష్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్, అధికారులు పాల్గొన్నారు.





## ఇసుక అక్రమ

# రవాణాపై కఠిన చర్యలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు ఇసుక సరఫరాను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మన ఇసుక' విధానం కింద ఇసుక వాహనాల ఆన్లైన్ బుకింగ్ను జిల్లా కలెక్టర్ హరిత ప్రారంభించారు. ఆసిఫాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రజలు నేరుగా ఆన్లైన్ ద్వారా ఇసుక బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డు గదిని పరిశీలించి భూమి సంబంధిత రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ లోకేశ్వర్, జిల్లా మైనింగ్ అధికారి గంగాధర్, తహశీల్దార్ రియాజ్ పాల్గొన్నారు.

## సమస్య ఏదైనా

# పరిష్కారం చూపుతాం

## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**ముథోల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లా శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చినా పోలీస్ సహాయాన్ని పొందవచ్చని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. బుధవారం భైంసా పట్టణంలో పోలీసు ప్రజావాణి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించాలని పోలీసులకు సూచించారు. జిల్లా పోలీస్ ప్రజావాణి వచ్చిన అర్థిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాలను ప్రశాంత వాతావరణంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసులు సిబ్బంది ఉన్నారు.





## ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

# సమస్యలు త్వరగా పరిష్కరించాలి





- బెల్లంపల్లి మండలంలో కెజిబివి, తహసీల్దార్ కార్యాలయం, పిహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ
- సమయపాలన పాటించని 11 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్..
- మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి..
- రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు
- ప్రజాపాలన ప్రగతిలో భాగంగా వైద్య శిబిరాల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులు, తరగతి గదులు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో కలిసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కార్యాలయ హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించని 11 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని బట్వాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15 రోజుల కార్యచరణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను ఉచితంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి



## మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

**దండేపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు డిమాండ్ చేశారు. దండేపల్లి మండలంలోని నెల్కివెంకటాపూర్, కొండాపూర్, ధర్మరావుపేట, నాగసముద్రం గ్రామాల్లో నేలకొరిగిన మొక్కజొన్న, వరి చేలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. సంబంధిత అధికారులు వెంటనే పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ అక్కల రవి, మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, బీఆర్ఎస్ నాయకులు రేని శ్రీనివాస్, బొమ్మెన మహేశ్, గొట్ల భూమన్న, పత్తిపాక శ్రీనివాస్, నజీర్, ఉస్మాన్ ఖాన్, రవి, ఇప్ప సాయి, జైనేని రాజేందర్, తదితరులు ఉన్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని కోరుతూ తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండేకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ అక్కల రవి, మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మెన మహేశ్, గొట్ల భూమన్న, పత్తిపాక శ్రీనివాస్, హరీశ్, తదితరులు ఉన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో

# 19 మందికి జైలు శిక్ష

**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో మందుబాబులకు కోర్టు జైలు శిక్ష విధించడం చర్చనీయాంశంగా మారింది. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కోర్టులో హాజరుపర్చగా ఆదిలాబాద్ ప్రిన్సిపల్ జేఎఫ్‌సీఎం జడ్జి భుక్య హుస్సేన్ బుధవారం తీర్పునిచ్చారు. మొత్తం 19 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, జడ్జి 13 మందికి మూడు రోజుల పాటు, ఆరుగురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌తో ప్రాణ నష్టం సంభవిస్తుందని, కుటుంబ పెద్ద కోల్పోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమవుతుందన్నారు. 17 మందిపై ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు చేయగా, ఇద్దరిపై వన్‌టౌన్‌లో కేసులు నమోదైనట్లు చెప్పారు.మద్యం సేవించి వాహనాలు నడప వద్దన్నారు.



# ప్రభుత్వ విధానాలపై ఇంటింటి ప్రచారం

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై బుధవారం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని బంగల్పేట వార్డులో ప్రజలను కలిసి సిపిఐ పార్టీ ప్రాధాన్యత ప్రజల కోసం చేసిన ఉద్యమాలు వివరిస్తూ సభ్యత్వం పార్టీ చెందాలను వసూలు చేసినట్టు జిల్లా కార్యదర్శి విలాస్ తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్, పట్టణ నాయకుల కామ్రేడ్ కోట్ల నారాయణ, ఐనూూ జిల్లా ఇంచార్జ దుర్గే అనంత రావు, గంగాధర్, రాజుల గంగాధర్, బిట్లింగు నవీన్, శంకర్ తదితరలు పాల్గొన్నారు.

# జ్యోతిర్లింగాల దర్శనం కోసం సైకిల్‌పై సవారీ

- మహారాష్ట్ర నుంచి 2024 నవంబర్ 1న ప్రారంభమైన సుదీర్ఘ సైకిల్ యాత్ర
- 9 రాష్ట్రాలు.. 11 జ్యోతిర్లింగాల సందర్శన పూర్తి
- చివరిగా కేదార్‌నాథ్ వైపు ప్రయాణం
- అలసిపోయి బస్టాండ్‌లో ఉన్న సాధువును ఇంటికి తీసుకెళ్లి భోజనం పెట్టిన మర్రి శివశంకర్



**మందమర్రి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
దైవ భక్తిని చాటుతూ మహారాష్ట్రకు చెందిన సంజయ్ కారత్ అనే వ్యక్తి ఏకంగా 15 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టాడు. సంజయ్ కారత్ దేశంలోని 12 జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలని 2024 నవంబర్ 1వ తేదీన సైకిల్‌పై బయలుదేరాడు. గుజరాత్, నేపాల్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 11 జ్యోతిర్లింగాలను దర్శించుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం మంచిర్యాల జిల్లా మందమర్రి మీదుగా వెళ్తున్నా సాధువు అలసిపోయి పాత బస్టాండ్ వద్ద రెస్ట్ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో బస్‌స్టాప్‌లో పడుకున్న సాధువును చూసిన, మర్రి శివ శంకర్ సాధువుతో మాట్లాడి, స్వయంగా తన ఇంటికి తీసుకుని వెళ్ళి భోజనం పెట్టాడు. సాధువు ఆశీర్వాదాలు తీసుకున్నాడు. అలాగే సన్మానంతో సత్కరించి, రోడ్ సేఫ్టీ కోసం సేఫ్టీ జాకెట్ ఇచ్చాడు. మర్రి శివ శంకర్ గతంలో 2022 లో 12 జ్యోతిర్లింగాలను సైకిల్‌పై దర్శనం చేసుకోవడం కోస మెరుపు. కేదార్నాథ్ వెళ్తున్న సంజయ్ కారత్‌కు తన స్వస్థలమైన అహ్మద్‌నగర్‌లోని గోశాల నిర్వహిస్తూ ఉండటం విశేషం. ఇందుకుగాను లోక కల్యాణం, గోవులను కాపాడటం కోసం సైకిల్ యాత్ర చేపట్టినట్టు సంజయ్ కారత్ చెప్పారు.

## జగన్నాథ్‌పూర్ ప్రాజెక్ట్ వద్ద

# యువకుడు గల్లంతు

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**



కాగజ్‌నగర్ మండలం జగన్నాథ్‌పూర్ ప్రాజెక్ట్ వద్ద విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఈత కొట్టేందుకు వెళ్లిన ముగ్గురు స్నేహితుల్లో ఒక యువకుడు నీటిలో గల్లంతయ్యాడు. మిగతా ఇద్దరు స్నేహితులు క్షేమంగా బయటపడ్డారు. గల్లంతైన యువకుడి కోసం స్థానికులు, అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.





## సల్మాన్‌కు జోడీగా నయన్

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్‌తో దర్శకుడు వంశీ పైడిపల్లి ఓ చిత్రం తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు నిర్మిస్తున్నారు. ఇందులో నయనతార కథానాయికగా నటించనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. ఈ విషయాన్నే చిత్ర బృందం మంగళవారం అధికారికంగా ప్రకటించింది. యాక్షన్ ప్రాధాన్య చిత్రంగా భారీ స్థాయిలో నిర్మితం కానున్న ఈ సినిమా ఈనెలలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



## ఇండియన్ ఫస్ట్ మోటోక్రాస్ ఫిల్మ్..


బాక్సాఫీసు ముందుకు ఈవారం రాబోతున్న చిత్రాల్లో 'బైకర్' ఒకటి. శర్వానంద్ , రాజశేఖర్ మాళవికా నాయర్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అభిలాష్ రెడ్డి తెరకెక్కించారు. ఏప్రిల్ 3న విడుదల కానున్న ఈ మూవీ గురించి తెలుసుకుందామా..మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంతో రూపొందిన తొలి భారతీయ చిత్రమిదే. ఈ స్పోర్ట్స్ యాక్షన్ మూవీలో తండ్రీకొడుకుల ఎమోషన్‌కూ అధిక ప్రాధాన్యం ఉంది.బైక్ రేసర్‌ను తలపించేందుకు శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు శర్వానంద్. దాదాపు 23 కేజీల బరువు తగ్గడంతోపాటు రేసింగ్‌లో కొన్ని నెలలపాటు శిక్షణ తీసుకున్నారు.

ఈ కథ రెండు భిన్న కాలాల్లో సాగుతుంది. 90ల నాటి 2- స్ట్రోక్ బైకులను ఈ సినిమా కోసం ప్రత్యేకంగా డిజైన్ చేయించారు.ఉత్కంఠభరిత రేసింగ్ ఎపిసోడ్లలో ఒరిజినాలిటీ మిస్ కాకుడదని.. ప్రొఫెషనల్ రేసర్లతోనే షూటింగ్ చేశారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికే రెండు నెలలకుపైగా సమయం పట్టింది. రేసింగ్ సీన్లు అన్నీ ఇండోనేసియాలోనే తెరకెక్కాయి.పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌లో కొంత రివర్స్ ప్రాసెస్ ఫాలో అయ్యారు. అంటే.. సౌండ్ డిజైనింగ్ పూర్తయ్యాక.. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాడ్ చేసి.. ఎడిటింగ్ చేశారు.

మన దేశంలో రేసింగ్ ఎప్పటి నుంచో ఉన్నా దానికి అంత ప్రాచుర్యం దక్కలేదనే అంశాన్ని రాజశేఖర్ పోషించిన పాత్ర ద్వారా తెరపైకి తీసుకొస్తున్నారు. హీరో తండ్రిగా ఆయన నటించారు.డాల్బీ, ఎపిక్, 4డీఎక్స్, పీసీఎక్స్ ఫార్మాట్స్‌లోనూ ఈ సినిమా రిలీజ్ కానుంది.

## 'అరసన్‌తో' గ్రాండ్ కంబ్యాక్!

గ్లామర్‌తోనే కాకుండా తన నటనతోనూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే ఆండ్రియా జెర్మియా ఇప్పుడు ఒక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఒక నటిగా తన వంతు కష్టపడి షూటింగ్ పూర్తి చేసినప్పటికీ, ఆమె నటించిన రెండు క్రేజీ ప్రాజెక్టులు పిశాచి-2, మానుషి విడుదల నోచుకోలేదు. తాజాగా, ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ఆండ్రియా, తన సినిమాల విడుదల గురించి వస్తున్న ప్రశ్నలకు చాలా ఎమోషనల్‌గా సమాధానమిచ్చారు. "ఆ రెండు చిత్రాల కోసం మీలాగే నేను కూడా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. కానీ అవి ఎప్పుడు థియేటర్లలోకి వస్తాయో నాకే తెలియదు. షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రాలకు నిర్మాత పరమైన సమస్యలు అడ్డుగా మారాయి.ఎవరో ఒకరు పెద్ద మనసు చేసుకుని ముందుకు వచ్చి, ఆ సినిమాలను ఆర్థిక ఇబ్బందుల నుంచి ఆదుకోవాలి. ఎంతో కష్టపడి చేసినా ఫలితం దక్కడం లేదు. అదే నాకు బాధగా ఉంది" అని చెప్పుకొచ్చింది. ఒక నటిగా తన వంతు పని పూర్తి చేశానని, ఇప్పుడు అంతా నిర్మాతలు, బయ్యర్ల చేతుల్లోనే ఉందని ఆమె స్పష్టం చేశారు.ముఖ్యంగా మిస్కిన్ దర్శకత్వంలో రూపొందిన 'పిశాచి-2'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి, కానీ ఆర్థిక చిక్కుల వల్ల అది వాయిదా పడుతూ వస్తోంది. ఆగిపోయిన రెండు సినిమాలను కూడా ఏదో ఒక ఓటీటీ సంస్థ అయినా కొనుగోలు చేసి విడుదల చేస్తే బాగుంటుందని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అయితే, ఈ నిరాశలో ఉన్న ఆండ్రియా అభిమానులకు ఒక క్రేజీ అప్‌డేట్ కూడా అందింది. స్టార్ హీరో శింబు సరసన 'అరసన్' అనే భారీ చిత్రంలో ఆమె నటించబోతున్నారు. వెట్రిమారన్ దర్శకత్వంలో రాబోతుండగా..కలైపులి ఎస్. థాను నిర్మిస్తుండగా, అనిరుథ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 'వడచెన్నై'కి సీక్వెల్‌గా రాబోతున్నట్లు గత కొద్ది కాలంగా వార్తలు వస్తున్నాయి. ఇక ఇందులో ఆండ్రియా చంద్ర పాత్రలో కనిపించనున్నట్లు ప్రకటించింది. ఈ క్రేజీ కాంబినేషన్ ఆండ్రియా కెరీర్‌కు మళ్ళీ పూర్వ వైభవం తెస్తుందని ఆమె ఫ్యాన్స్ భావిస్తున్నారు.




# అక్షరాలు నేర్పే చోట.. అకృత్యాల నీడలు

- నిర్మల్ జిల్లాలోని గురుకులంలో 'నరకం'
- పసివాడిపై 10 మంది సీనియర్ల అమానుషం
- నవంబర్‌లో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి
- అనారోగ్యంతో బాలుడు ఆసుపత్రి పాలు
- పురుషనాళానికి దారం కట్టి, పెన్నులతో గుచ్చి వేధింపులు
- ఇన్‌ఫెక్షన్ కావడంతో తల్లిదండ్రులకు తెలిసిన నిజం
- ఫిబ్రవరిలో ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్
- తమకు సంబంధం లేదని ప్రిన్సిపాల్ సమాధానం
- విద్యార్థి సంఘాల ఒత్తిడితో రంగంలోకి పోలీసులు
- మొదట ర్యాగింగ్, తర్వాత పోక్సో కేసు నమోదు
- ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుడిపై శాఖాపరమైన చర్యలు
- గురుకుల కో- ఆర్డినేటర్ విచారణ

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

నిర్మల్‌లోని గురుకులంలో జూనియర్‌పై జరిగిన అమానుష ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని గురుకులంలో ఓ గ్రామానికి చెందిన విద్యార్థి ఏడవ తరగతి చదువుతున్నాడు. అతడిపై అదే పాఠశాలలో చదువుతున్న 10మంది సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. బాలుడి పురుషనాళానికి తాడు కట్టి పెన్నులతో గుచ్చి వేధించినట్టు తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ఈ ఘటన నవంబర్‌లో జరిగింది. బాలుడు అనారోగ్యానికి గురై ఇంటికి వెళ్లి, ఇప్పటివరకు పాఠ శాలకు రాలేదు. ఇన్ఫెక్షన్‌కు గురవడంతో తల్లిదండ్రులు ప్రశ్నించగా విషయాన్ని చెప్పా డు. ఈ విషయం అప్పటి ప్రిన్సిపాల్ దృష్టికి తెచ్చారు. సీనియర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు. వారికి టీసీలు ఇవ్వాలని అనుకున్నప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఈ విద్యా సంవత్సరం చదువుకు ఆటంకం కలగకుండా అవకాశం కల్పించారు. విద్యార్థికి ప్రిన్సిపల్ పర్యవేక్షణలో వైద్యం చేయించారు. ఫిబ్రవరిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రూ.30 వేలు ఖర్చు చేసి ఆపరేషన్ చేయించినట్టు తెలిసింది. తమ కుమా రుడి ఆరోగ్యం బాగుపడలేదని భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మంచి వైద్యం అందించేలా చూడాలని తల్లిదండ్రు లు కోరినట్లు చెప్తున్నారు. అది తమ పరిధిలో లేదని ప్రిన్సిపల్ సమాధానం ఇచ్చినట్టు తెలుస్తోంది. 10 మందిపై చర్యలు తీసుకోవాలని, ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది నైతిక బాధ్యత వహించాలని తల్లిదండ్రులు విద్యార్థి సంఘ నాయకులతో ఒత్తిడి తెచ్చారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ కిషోర్‌కుమార్‌కు విన్నవించారు. విచారణ జరిపిన అధికారులు సంఘటనపై చర్యలు తీసుకోవాలని గురుకుల సిబ్బందిని సూచించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు. 10 మంది సీనియర్లపై పోలీసులు మొదట ర్యాగింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు పోక్సోకు బదిలీ చేసినట్టు తెలుస్తోంది. ప్రిన్సిపల్, ఉపాధ్యాయుడుపై కూడా శాఖా పరమైన చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. బుధవారం పాఠశాలను గురుకుల ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శ్రీధర్ సందర్శించి శాఖ పరమైన విచారణ నిర్వహించి నివేదికను కలెక్టర్ ఇతర అధికారు లకు నివేదించినట్టు చెప్పారు.



### ఆలయ నిర్మాణంలో

## నాణ్యత పాటించాలి

**వాంకిడి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

చిన్న వాంకిడి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన హనుమాన్ మందిర్ నిర్మాణ పనులను బుధవారం వాంకిడి సర్పంచ్ సతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా గ్రామ ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. గ్రామస్తుల సహకారంతో జరుగుతున్న ఈ నిర్మాణం ప్రతి ఒక్కరికి గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, దీర్ఘకాలం నిలిచే విధంగా చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. అవసరమైన చోట ఇంజినీరింగ్ సలహాలు తీసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు గ్రామాభివృద్ధి కోసం ఇలాంటి సామూహిక కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని, యువత ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో వాంకిడి మాజీ సర్పంచ్ బండ తుకారం, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

### ఎఫ్ఏసీ శ్రీదేవికి మున్సిపల్ చైర్‌పర్సన్ వినతి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు చేయాలని బెల్లంపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ దావ స్వాతిరమేశ్ కోరారు. బుధవారం హైదరాబాద్ లో పురపాలక పరిపాలన శాఖ ప్రభుత్వ కార్యదర్శి పురపాలక పరిపాలన కమిషనర్ డైరెక్టర్ (ఎఫ్ఏసి) డాక్టర్ టి.కె.శ్రీదేవి ని కలిశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామితో కలిసి ఎఫ్ఏసీ డా.శ్రీదేవికి వినతి పత్రం అందచేశారు. డంపింగ్ యార్డు అభివృద్ధి కోసం (కంపౌండ్ వాల్, అంతర్గత రహదారి, విద్యుత్ దీపాలు మొదలైన వాటితో సహా పలుఅభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే వైకుంఠ ధామం, బెల్లంపల్లి పట్టణంలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ కోసం 11 నూతన 'స్వచ్ఛ ఆటోల' కొనుగోలు, మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు మురుగు కాలువల నిర్మాణం, కోసం నిధులు విడుదల ను కోరారు. అదేవిధంగా పారి



శుధ్య పనుల నిర్వహణ కోసం ఇద్దరు శానిటేషన్ ఇన్స్‌పెక్టర్లు, సరిపడా శానిటేషన్ సిబ్బందిని నియమించాలని, పట్టణంలోని పలు ప్రాంతాలలో పెద్ద డ్రైన్‌లు, వాటి విస్తరణ పనుల నిర్మాణం అభివృద్ధి పనులకు నిధులు కావాలని తెలిపారు. ప్రతిపాదిత అభివృద్ధి పనులు కోసం త్వరితగతిన సరిపడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ శాఖ కమిషన్ డైరెక్టర్ శ్రీదేవీ అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించినట్టు మునిసిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేశ్ తెలిపారు.

# షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధం

**లక్ష్మణచాంద, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**



ఆరుగలం కష్టపడి పండించిన మొక్కజొన్న షార్ట్ సర్కులతో దగ్ధం కావడంతో రైతుకు తీవ్ర నష్టం కలిగింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం మునుపెల్లి గ్రామానికి చెందిన ఐలాండ్ లావణ్య అనే రైతు మొక్కజొన్న కోసి పంట చేల్లో ఎండబెడుతుంది. బుధవారం విద్యుత్ తీగల వల్ల షార్ట్ సర్క్యూట్ ఏర్పడి నిప్పు మొక్కజొన్న పంటపై పడడంతో ఒక్కసారిగా మంటలు చేరేగాయి దీని ఆర్పేందుకు రైతులు ప్రయత్నించిన మంటలు ఆరలేదు. రెండు ఎకరాల పంట నష్టపోయారని 50000 వరకు నష్టం వాటిల్లినట్టు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



### మంత్రి వివేక్‌ను కలిసిన

## చైర్‌పర్సన్ స్వాతి రమేశ్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ దావ స్వాతిరమేష్ దంపతులు రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులను మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

### గ్రామ, మండలాల్లో ప్రజా పాలన

## ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

**ఖానాపూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామ పంచాయతీలలో గురువారం గ్రామసభలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు ఈ మేరకు ఖానాపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున గ్రామ సభలను పంచాయతీ సర్పంచ్లు పాలకమండలి సభ్యులు అధికారులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఎంపీఓ రత్నాకర్ రావు, ఎంఈఓ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.




# లేబర్ కోడ్ల రద్దు కోసం నల్ల బ్యాడ్జిలతో నిరసన

**బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా, బెల్లంపల్లి సింగరేణి సివిక్ విభాగంలో బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని చేశారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీ యూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలు, కార్పొరేట్లకు అనుకూలంగా మార్చారని విమర్శించారు. 4, లేబర్ కోడ్‌లుగా కుదించి దేశంలోని కార్మిక వర్గాన్ని కార్పొరేట్ కాళ్ల కింద బానిసలుగా మార్చే లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు కోసం దేశవ్యాప్తంగా సార్వత్రిక



సమ్మెలే కాకుండా, లెక్కకు మిక్కిలి ఆందోళన కార్యక్రమాలు కొనసాగాయన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను కార్మిక వర్గానికి కంటకంగా ఉరితాలుగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేస్తూ తమ ప్రభుత్వాలు తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని విజ్ఞప్తి చేశాయనీ తెలిపారు. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ కార్మిక వర్గం హక్కులను హరించడానికి పూనుకున్నదనీ ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నాయకులు చరణ్, రీజియన్ నాయకులు ఎం కృష్ణవేణి, వెంకటి, కొమరయ్య, శ్యామ్, చంద్రకళ, పద్మ, కన్నడ, దేవమ్మ, భాను ప్రకాష్, గణేష్, కరుణ పాల్గొన్నారు.




# ఆదిలాబాద్ రాజకీయం
# ఇక 'ఐదు' రెట్లు వేడి..!

- పునర్విభజన సెగ.. ఉమ్మడి జిల్లాలో కొత్త పోరుకు తెర!
- మారనున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 'మ్యాప్'.. చిగురిస్తున్న ఆశలు!
- ఉమ్మడి ఆదిలాబాద్‌లో కొత్తగా ఐదు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ సీట్ పెరిగే ఛాన్స్
- 2011 జనాభా లెక్కల ప్రాతిపాదికన ఏర్పాటుకు కేంద్రం కసరత్తు
- పునర్విభజనతో పెరగనున్న నియోజకవర్గాల సంఖ్య
- మంచిర్యాల ఎంపీ సీటు, లక్షెట్టిపేట వైభవం ■ రాజకీయ ముఖచిత్రం చేంజ్
- ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారీగా కుదురుకోనున్న నియోజకవర్గాలు!
- ఆశావహుల్లో అప్పుడే చిగురిస్తున్న 'కొత్త' ఆశలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**రానున్న 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడే నియోజకవర్గాలపై జోరుగా చర్చ సాగుతున్నది. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉండగా.. 50 శాతం పెంచాలన్న నిబంధన మేరకు కొత్తగా 60 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పటవుతాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.** అదే లెక్కన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న పది నియోజకవర్గాలకు అదనంగా ఐదు నియోజకవర్గాలు పెరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతం జనగణన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో 2011 జనాభా లెక్కల ప్రాతిపదికనే కొత్త అసెంబ్లీ స్థానాలు పెంచేందుకు కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న పది నియోజకవర్గాలతోపాటు కొత్తగా ఐదు నియోజకవర్గాలు ఏర్పడడంతోపాటు, పాత నియోజకవర్గాల రిజర్వేషన్లు(ఎస్సీ, ఎస్టీ, మహిళలు, జనరల్) స్థానాల్లో మార్పులుంటాయన్న చర్చల నేపథ్యంలో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కొత్త నియోజకవర్గం ఏర్పడిన, ఉన్న రిజర్వేషన్ మారిన ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశాలుంటాయని పలువురు నాయకులు భావిస్తున్నారు. అదే జరిగితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందన్న చర్చ నడుస్తున్నది.

రానున్న 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన(డీ లిమిటేషన్) చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడే నియోజకవర్గాలపై జోరుగా చర్చ సాగుతున్నది. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉండగా.. 50 శాతం పెంచాలన్న నిబంధన మేరకు కొత్తగా 60 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పటవుతాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

అదే లెక్కన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న పది నియోజకవర్గాలకు అదనంగా ఐదు నియోజకవర్గాలు పెరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతం జనగణన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో 2011 జనాభా లెక్కల ప్రాతిపదికనే కొత్త అసెంబ్లీ స్థానాలు పెంచేందుకు కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న పది నియోజకవర్గాలతోపాటు కొత్తగా ఐదు నియోజకవర్గాలు ఏర్పడడంతోపాటు, పాత నియోజకవర్గాల రిజర్వేషన్లు స్థానాల్లో మార్పులుంటాయన్న చర్చల నేపథ్యంలో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కొత్త నియోజకవర్గం ఏర్పడిన, ఉన్న రిజర్వేషన్ మారిన ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశాలుంటాయని పలువురు నాయకులు భావిస్తున్నారు. అదే జరిగితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందన్న చర్చనడుస్తున్నది. ఆశావహులు అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు.

**ఎంపీ స్థానంగా మంచిర్యాల?**

రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా, డీ లిమిటేషన్‌లో తొమ్మిది లోక్‌సభ స్థానాలు అదనంగా పెరిగే అవకాశాలున్నాయి. రాష్ట్ర జనాభా యూనిట్‌గా లోక్‌సభ స్థానాలు ఏర్పాటు కానున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఆదిలాబాద్, పెద్దపల్లితోపాటు మరోస్థానం కొత్తగా ఏర్పాటు అవుతుందని, అది కూడా మంచిర్యాల కేంద్రంగా వచ్చే అవకాశం ఉందన్న చర్చ సాగుతున్నది. ఇక జిల్లా యూనిట్‌గా కొత్త అసెంబ్లీ స్థానాలు ఏర్పాటు కానున్నట్లు సమాచారం. దీంతో భౌగోళికంగా నియోజకవర్గాలు వేర్వేరు జిల్లాల్లో కాకుండా ఒకే జిల్లాలో ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. 2016లో కొత్త జిల్లాలు ఏర్పాటైన సమయంలో నియోజకవర్గాల్లో కొన్ని మండలాలు ఒక జిల్లాలో, మరికొన్ని మండలాలు ఒక జిల్లాలోకి వెళ్లాయి. పరిపాలన సౌలభ్యం కోసం వీటిని మార్చాలన్న అభిప్రాయాలు ఎప్పటి నుంచో వ్యక్తమవుతున్నాయి. ఆసిఫాబాద్ నియోజకవర్గానికి చెందిన నార్నూర్, గాదిగూడ మండలాలు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నాయి. నిర్మల్ జిల్లాలో ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన జన్నారం మండలం మంచిర్యాల జిల్లాలో.. ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాలు ఆదిలాబాద్ జిల్లా లో.. మిగిలిన పెంబి, దస్తురాబాద్, కడెం మండలాలు నిర్మల్ జిల్లాలో ఉన్నాయి. నిర్మల్ జిల్లా ముథోల్, ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గాల్లోని కొన్ని గ్రామాలు వేరే జిల్లాల్లో ఉన్నాయి. కొత్త నియోజకవర్గాల ఏర్పాటులో జిల్లాల యూనిట్‌గా తీసుకొని చేయనుండడంతో నియోజకవర్గ కేంద్రం ఒక జిల్లాలు, మండలం గ్రామం మరో జిల్లాలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు.

**ఆదిలాబాద్ జిల్లాలో...**

ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలు ఉండగా.. జనాభాను అనుసరించి కొత్తగా ఒకటి లేదా రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి. ఉట్నూర్ లేదా ఇంద్రవెల్లి కేంద్రంగా(నార్నూర్, జైనూర్, సిరికొండ, ఇంద్రబెల్లి, ఉట్నూర్ మండలాలతో పూర్తి ఏజెన్సి నియోజకవర్గంగా ఓ నియోజకవర్గం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. దీంతోపాటు ఆదిలాబాద్ రూరల్ నియోజకవర్గం తాంసి, భీంపూర్, తలమడుగు మండలాలతోపాటు జైనథ్, బేల మండలాల్లో కొంత భాగం కలుపుకొని కొత్త నియోజకవర్గం ఏర్పడవచ్చన్న చర్చ నడుస్తున్నది.

**నిర్మల్ జిల్లాలో...**

నిర్మల్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న మూడు నియోజకవర్గాలతోపాటు కొత్తగా మరో నియోజకవర్గం ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి. నర్సాపూర్(జీ) కొత్త నియోజకవర్గంగా కుంటాల, లోకేశ్వరం, నర్సాపూర్(జీ) మండలంతోపాటు సారంగాపూర్ మండలం నుంచి కొంత భాగం కలుపుకొని కొత్త నియోజకవర్గం ఏర్పడే ఛాన్స్ ఉంది.

**ఆసిఫాబాద్ జిల్లాలో...**

ఆసిఫాబాద్ జిల్లాలో జైనూర్, లింగాపూర్, కెరిమెరి, సిర్పూర్ (యూ) ప్యూర్ ఏజెన్సీ ప్రాంతం అంతా కలిపి ఒక నియోజకవర్గం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉంది. మరో వైపు కౌటాల కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయాలం టూ స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తున్నది. ప్రస్తుతం ఉన్న ఆసిఫాబాద్ నియోజకవర్గంతోపాటు వాంకిడి, రెబ్బెన, తిర్యాణి, ఆసిఫాబాద్ రూరల్ మండలాలను కలుపుకొని రూరల్ నియోజకవర్గం అన్న చర్చ నడుస్తున్నది.

**మంచిర్యాల జిల్లాలో...**

మంచిర్యాల జిల్లాలో లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారంతోపాటు హాజీపూర్ మండలాన్ని కలుపుకొని ఓ నియోజకవర్గం ఏర్పాటుకు డిమాండ్ వినిపిస్తున్నది. ఇప్పటికే లక్షెట్టిపేట నియోజకవర్గంపై స్థానికంగా అఖిలపక్షం ఏర్పాటైంది. గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఉన్న లక్షెట్టిపేటకు పూర్వ వైభవం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. డీ లిమిటేషన్‌లో లక్షెట్టిపేట కొత్త అసెంబ్లీ కావడం పక్కాగా మారింది. మరోవైపు చెన్నూర్ నియోజకవర్గంలోని మంద్రమరి, రామకృష్ణాపూర్, బెల్లంపల్లి నియోజకవర్గంలోని కొంత భాగాన్ని కలుపుకొని మరో నియోజకవర్గం ఏర్పాటు కావచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# తల్లి ప్రేమకు నోచుకోని పసికందు

- వైద్యం అందక బాలింత మృతి ■ పుట్టిన పది రోజులకే అనాథలైన ఇద్దరు చిన్నారులు
- రిమ్స్‌లో సరైన చికిత్స అందలేదని కుటుంబ సభ్యుల ఆవేదన

**ఉట్నూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం):** ఆమె కన్న కలలు కల్లలయ్యాయి. పండంటి మగబిడ్డ పుట్టాడన్న సంతోషం ఆ కుటుంబంలో పది రోజులు కూడా నిలవలేదు. సరైన వైద్యం అందక, ఉన్నత ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆ తల్లి ప్రాణాలు విడిచింది. ఉట్నూర్ మండలం హీరాపూర్ (జే) గ్రామానికి చెందిన గిరిజన బాలింత కుంర జంగుబాయి (32) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. హీరాపూర్ గ్రామానికి చెందిన కుంర చందు, జంగుబాయి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఏడేళ్ల కుమార్తె ఉంది. రెండో కాన్పు కోసం జంగుబాయి గత నెల 22న ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చేరింది. 23వ తేదీన ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. అయితే, ప్రసవం తర్వాత ఆమె ఆరోగ్యం క్షీణించింది. వారం రోజులకు పైగా రిమ్స్‌లో చికిత్స పొందినప్పటికీ పరిస్థితి విషమించడంతో, వైద్యులు ఆమెను హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే జంగుబాయి కన్నుమూసింది.

**నిర్లక్ష్యమే ప్రాణం తీసిందా?**

జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో అన్ని వసతులు ఉన్నాయని చెబుతున్నా, తమ బిడ్డకు సరైన వైద్యం అందలేదని జంగుబాయి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వారం రోజులు ఆసుపత్రిలో ఉన్నా వైద్యులు నిర్లక్ష్యం వహించారని, సరైన సమయంలో స్పందించి ఉంటే ఆమె బతికేదని వారు వాపోతున్నారు. పరిస్థితి చేదాటిన తర్వాత హైదరాబాద్‌కు పంపడం వల్లే ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అమ్మ కోసం చిన్నారుల అన్వేషణ..**




తల్లి మరణంతో ఏడేళ్ల కుమార్తెతోపాటు, కళ్లు కూడా తెరవని పది రోజుల పసికందు తల్లి ప్రేమకు దూరమయ్యారు. ఇంటికి తిరిగి వస్తుందనుకున్న అమ్మ నిర్జీవంగా పడి ఉండటం చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందక ఇలాంటి ప్రాణాలు ఎన్నాళ్లు బలి కావాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

**లక్ష్మణచాంద, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వడ్యాల్ గ్రామంలో బుధవారం 20 లక్షల తో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్ పసుపుల నరేష్. మాజీ మండల అధ్యక్షుడు కొంద్ర నరేష్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి నారా గౌడ్‌లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్యాల్ విడిసి క్యాషియర్ సల్ల రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ రవి, కప్పగంటి మోహన్, వార్డు సభ్యులు గ్రామ విడిసి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# మిత్రమా.. నీ కుటుంబానికి మేమున్నాం!

- గుండెపోటుతో మరణించిన స్నేహితుడికి అక్షరాలా రూ. 6.61 లక్షల నివాళి
- సామ్రాట్ భార్యకు విరాళం అందజేసిన మిత్రులు
- మానవత్వాన్ని చాటుకున్న వైనం

**దండేపల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
స్నేహం అంటే కేవలం కలిసి నవ్వడం మాత్రమే కాదు.. కష్టకాలంలో కన్నీరు తుడిచి కొండంత అండగా నిలవడమని దండేపల్లి మండలం మామిడిపల్లి మిత్రబృందం నిరూపించింది. అకాల మరణం చెందిన తన స్నేహితుడి కుటుంబాన్ని రోడ్డున పడనీయకుండా, ఆ చిన్నారుల భవిష్యత్తుకు భరోసానిస్తూ మిత్రులు చూపిన ఔదార్యం అందరినీ కదిలించింది. వివరాల్లోకి వెళ్తే.. మామిడిపల్లి గ్రామానికి చెందిన రంగు సామ్రాట్ అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సామ్రాట్ మరణంతో ఆ ఇల్లు చీకటిమయమైంది. భర్తను కోల్పోయిన భార్య శైలజ, తండ్రి లేని ఇద్దరు పసిపిల్లల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని చూసి సామ్రాట్ స్నేహితుడు శీను నాయక్ చలించిపోయారు.

**అండగా నిలిచిన మిత్రబృందం...**
శీను నాయక్ చొరవతో 'తెలంగాణ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అసోసియేషన్' ఆధ్వర్యంలో విరాళాల సేకరణ ప్రారంభించారు. స్నేహితుడి జ్ఞాపకార్థం, అతని పిల్లల చదువుల కోసం సాగించిన ఈ విరాళాల సేకరణకు అనూహ్య స్పందన లభించింది. సభ్యులందరూ కలిసి ఏకంగా రూ. 6,61,203 (ఆరు లక్షల అరవై ఒక్క వేల రెండు వందల మూడు రూపాయలు) సేకరించారు. ఈ మొత్తాన్ని బుధవారం సామ్రాట్ భార్య శైలజకు అందజేసి, ఆమెకు ధైర్యం చెప్పారు.

**ముందుకు వస్తున్న పాఠశాల మిత్రులు...**
కేవలం అసోసియేషన్ సభ్యులే కాకుండా, సామ్రాట్‌తో కలిసి పదో తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు కూడా తమ వంతు సాయం చేసేందుకు సిద్ధమయ్యారు. తమ స్నేహితుడు భౌతికంగా దూరమైనా, అతని జ్ఞాపకాలు తమతోనే ఉన్నాయని, అతని కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యతని వారు పేర్కొన్నారు. ప్రస్తుత స్వార్థపూరిత సమాజంలో కూడా స్నేహానికి ఇంతటి విలువనిచ్చి, ఒక నిరుపేద కుటుంబానికి ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించడంపై గ్రామస్తులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మిత్రులంటే ఇలా ఉండాలి" అంటూ అందరూ వారిని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఈ సాయం సామ్రాట్ పిల్లల విద్యాబుద్ధులకు, ఆ కుటుంబ గౌరవప్రదమైన జీవనానికి ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతీ ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అభినందించారు.



## నూతన బార్ అసోసియేషన్
# ప్రమాణ స్వీకారం

**ఉట్నూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ నూతన ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు బుధవారం బార్ అసోసియేషన్ హాలులో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారని ఎన్నికల అధికారి నాతరి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎగ్జిక్యూటివ్ బాడీ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్షులు బానోత్ జగన్ నాయక్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వారి సంక్షేమశీ కోసం పాటు పడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ జగన్ నాయక్ ఉపాధ్యక్షుడు పవార్ వసంత్ రావు ప్రధాన కార్యదర్శి జైవంత్ రావు జాయింట్ సెక్రటరీ అశోక్ కోశాధికారి శ్రీనివాస్ లైబ్రరీ సెక్రటరీ విశాల్ జాదవ్ స్పోర్ట్స్ సెక్రటరీ నునవత్ వినోద్ న్యాయవాదులు బాపురెడ్డి జమీర్ ఖాన్ పెందూర్ ప్రభాకర్ ధీరజ్ గుప్తా చంద్రమౌళి లక్ష్మినారాయణ దుర్వ మహేష్ తదితరులు పాల్గొన్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

# పవర్ టిల్లర్ల పంపిణీ

**జన్నారం, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా జన్నారం మండలానికి మంజూరైన 5 పవర్ టిల్లర్లను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం రైతులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు ఒక యూనిట్ ఖర్చు 2,43,000 ఉండగా ప్రభుత్వం 1,20,000 సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు.



# తపలాపూర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




**జన్నారం, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల రోజులలో భాగంగా బుధవారం రోజున తపాలాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరంలో ఎన్‌సిడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జన్నారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన వారందరికీ మధుమేహం పరీక్షలు రక్తపోటు పరీక్షలు చేసి మధుమేహం మరియు రక్త పోటు వ్యాధిగ్రస్తులను గుర్తించి మందుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతినెలా వారికి రిస్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు మధుమేహం, రక్తపోటు లక్షణాలను తెలియజేసి రక్తపోటు, మధుమేహం వ్యాధుల నివారణకు మంచి ఆహారపు అలవాట్లు, యోగ, మెడిటేషన్ వ్యాయామం చేయాలని సూచించారు. 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బుధవారం తపాలాపూర్ లో రక్తపోటు మధుమేహం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మురిమడుగుల కవిత రాజన్న, ఉప సర్పంచ్ మామిడి రాజన్న,హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ,ఎం ఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, మాధవి,పంచాయతీ కార్యదర్శి రమేష్ అంగన్వాడీ టీచర్స్ మామిడి కవిత శ్రీవాణి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఉద్యాన నర్సరీని సుందర పార్కులా తీర్చిదిద్దాలి

## ఐటీడీఏ పీఓ యువరాజు మర్మాట్

**ఉట్నూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్‌లోని ఐటీడీఏ ఉద్యాన నర్సరీని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజు మర్మాట్ అధికారులకు సూచించారు. బుధవారం ఆదిలాబాద్ శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి ఉట్నూర్ మండల కేంద్రంలోని ఉద్యాన, శిక్షణ కేంద్రం (హెచ్‌ఎన్టిసి)ని సందర్శించారు. ఈ సందర్భంగా 50 ఎకరాల ఉద్యాన నర్సరీని సుందరంగా పార్కు లాగా తీర్చిదిద్దడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సందర్శకులు వచ్చి సేదదీరేలాగా ఏర్పాట్లు చేయాలని, విశ్రాంతి భవనాన్ని తిరిగి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి



తీసుకురావాలని ఉద్యాన అధికారి సందీప్ కుమార్‌ను ఆదేశించారు. రాక్ గార్డెన్, బటర్ఫ్లై గార్డెన్, లాన్, వంటి వి ఏర్పాటు చేయాలనీ, పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

## మహనీయుల జయంతి, వర్ధంతిలను
# ఘనంగా నిర్వహించాలి
## బీసి రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్

**మంచిర్యాల, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
ఈ నెలలో వచ్చే బడుగు యోధుల మహనీయుల జయంతి వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గాజోజు నాగభూషణం అన్నారు. బుధవారం చార్వాక హాస్పిటల్ సమావేశ మందిరం వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులను వారి జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికి బడుగుల జ్ఞాన పండుగలుగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెలలో పోతులూరి వీరబ్రహ్మం, మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, గౌతు లచ్చన్న, దొడ్డి కొమరయ్య, శివసాగర్, అనిశెట్టి రజిత తదితర సామాజిక యోధుల జయంతులు వర్ధంతులు ఉన్నందువలన ఈ నెలకు అధికం ప్రాముఖ్యం ఉన్నదని అన్నారు. బీసీ రచయితలు అందరూ రచనల ద్వారా తమ ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గోపగాని రవీందర్, ప్రసిద్ధ కవి అల్లాడి శ్రీనివాస్, డాక్టర్ నీలకంఠేశ్వరరావు, దుర్గం రాజేశం గౌడ్ పాల్గొన్నారు.



## ఆదివాసీ మహిళలను అవమానపరిచిన
# తహసీల్దార్ క్షమాపణలు చెప్పాలి



**తాండూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా తాండూర్ తహసీల్ కార్యాలయంలో ఆదివాసీ మహిళలను అవమానపరిచిన తహసీల్దార్ జ్యోత్స్న క్షమాపణలు చెప్పాలంటూ ఆదివాసి గిరిజన మహిళలు డిమాండ్ చేశారు. బుధవారం తాండూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పోడు భూముల సమస్యపై సోమవారం రోజున తహసీల్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేయడానికి ప్రయత్నించిన కిష్టంపేట పంచాయతీ ఆదివాసీ గిరిజన మహిళలు అవమానించారని తెలిపారు. తహసీల్దార్ జ్యోత్స్న మహిళల సమస్యలు వినాల్సిన బదులు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అగౌరవ పరిచారని మహిళలు గంగుల లక్ష్మి, టేకం జ్యోతి, టేకం సాలక్క, టేకం శంకరమ్మ, కోయ భాగ్య, ఊరడి బుజ్జమ్మ ఆరోపించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు స్పందిస్తూ, ఆదివాసీ మహిళలను అవమానించిన తహసీల్దార్ వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు రవీందర్, సమ్మయ్య, మణికుమార్, రాజేష్, మహేష్, మండిగ చిన్నయ్య, రాజయ్యతో ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

# మరో 'కొండగట్టు'గా విరాజిల్లుతున్న కేస్లాపూర్

- నేడు హనుమాన్ జయంతి!
- భారీ విగ్రహం, చారిత్రక నేపథ్యంతో భక్తుల కొంగుబంగారంగా వీరాంజనేయుడు
- సుప్రభాత సేవ నుంచి అన్నదానం వరకు
- ఆలయాల్లో సర్వం సిద్ధం చేసిన నిర్వాహకులు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంతో పాటు ఇతర హనుమాన్ ఆలయాలు హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. గురువారం జయంతి సంద ర్భంగా జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయం, బజార్వాడీ, కంచుకోట, హీరాపూర్, టీ ఆర్ నగర్, బ్రాహ్మణవాడ, జన్కాపూ ర్, గంగపుత్రకాలనీలతో పాటు జిల్లావ్యాప్తంగా హనుమాన్ ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో జయంతి ఏర్పాట్లను పూర్తి చేశారు. చారిత్రక నేపథ్యం.. పట్టణానికి ఈశాన్య ప్రాంతాన ఉత్తర వాహిణి పెద్ద వాగు తీరాన మరో కొండగట్టు పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతోన్న కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయానికి ప్రత్యేక చారిత్రక నేపథ్యం ఉంది. గోం డురాజుల కాలంలో కేస్లాపూర్‌లో విశేష పూజలందుకున్న వీరాంజనేయుడు భక్తులకు కొంగు బంగారంగా చెప్పుకుంటారు. కేస్లాపూర్ ఆలయంలో ప్రతీ రోజు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వీరాంజనేయుడికి మొక్కులు తీర్చుకునే భక్తుల తాకిడి పెరుగుతున్నందున ఆల య పునరుద్ధరణ, వసతుల కల్పనకు ఆలయ కమిటీ కృషి చేస్తోంది. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు శిరీష్ శర్మ, భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది. ఆలయ ముఖ ద్వారం సమీపంలో రూ. 8లక్షల ఖర్చుతో 41 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేసిన అభయాంజనేయ స్వామి భారీ విగ్రహం పట్టణానికి క్షేత్ర పాలకుడిగా ఉంది. జయంతిని పురస్కరించుకొని నేడు కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమై, 5.30 గంటలకు కలశ గణపతిపూజ, పున్యావచనం,



అఖండ దీపారాధన, 6 గంటలకు ధ్వజారోహణము, హారతి, 6.30కి నవగ్రహ స్థాపన, పూజా, 7.30కి శ్రీ ఆం జనేయ స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 8.30 కి సహస్ర తమలాపత్ర, సహస్ర ఫల పుష్పార్చన, 9 గంటలకు నవగ్రహ, రుద్రహోవనము, బలిహరణము, పూర్ణాహుతి, 9.40కి మంగళ హారతి, మహామంత్రపుష్పం, తీర్థ ప్రసాదవితరణ, 10 గంటలకు మహాప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

**హనుమాన్ జయంతికి.. 450 మందితో బందోబస్తు**

జిల్లా వ్యాప్తంగా గురువారం జరిగే హనుమాన్ జయంతి ఉత్స వాలకు 450 పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ నితికా పంత్ ఒక ప్రకటనలో తెలిపారు. శోభాయాత్ర మార్గాలు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక బలగాలను మోహరించామన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మొద్దని సూచించారు. ఎస్సైలు, ఆర్ఎస్సై లు 29 మంది, ఆర్ఎస్ఐ, సీఐలు ఏడుగురు, ఏఎస్పీ, డీఎస్పీలు ఇద్దరు, ఇతర సిబ్బంది, హోంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది బం దోబస్తులో ఉంటారని తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా జిల్లావ్యాప్తంగా ఈ నెల 30 వరకు 30 పోలీసు యాక్టు 1861 కొనసాగిస్తున్నట్లు ఎస్పీ నితిక పంత్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సబ్ డివిజనల్ పోలీసు అధికారి, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పబ్లిక్ సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించొద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**నేడు హనుమాన్ శోభాయాత్ర**

దహెగాం మండల కేంద్రంలో గురువారం హను మాన్ జయంతిని పురస్కరించుకొని శోభాయాత్ర చేపట్టనున్నారు. మండల కేంద్రంలోని స్థానిక శివాలయం నుంచి వీధుల గుండా మార్కెట్ ఏరియా మీదుగా పాత దహెగాంలోని అభయాం జనేయ స్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వ హించనున్నారు. మార్కెట్ ఏరియాలో కాషాయ తోరణాలు, జెండా ఏర్పాటు చేశారు. అభయాం జనేయ స్వామి ఆలయ ఆవరణలో భక్తులకు భోజన వసతి కల్పించనున్నారు. పెంచికల్పేట్: మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి, శోభాయాత్రను నిర్వహించేందుకు హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.30 గంటలకు విగ్ర హం వద్ద నుంచి ఎల్లూర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించను న్నారు. మాజీ జెడ్పీటీసీ సముద్రాల సరిత రాజన్నల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

**జన్కాపూర్ ఆలయంలో ప్రత్యేక పూజలు..**

హనుమాన్ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ హనుమాన్ ఆలయంలో ఆలయ అర్చకులు రాంచందర్‌మసాద్ ఆధ్వర్యంలో ధ్వజారోహన చేసి స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ జయంతికి ఒక రోజు ముందు వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కౌన్సిలర్ వినోద్, ఆలయ కమిటీ అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

---

# నీరు పుష్కలంగా త్రాగాలి

» రోజుకు ఎంత పరిమాణంలో నీరు అవసరమన్ అంశంపై నిపుణుల సూచనలు



ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్ : ఎండలు మండిపోతున్నాయి. భానుడి సెగలకు విరుగుడు మంచి నీరే! ఇతర శీతల పానీయాల కన్నా స్వచ్ఛమైన నీరే వేసవి తాపం నుంచి రక్షణ కల్పిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మానవుడి శరీర బరువులో 75 శాతం వరకు నీరు ఉంటుందని, శరీరం సరిగా పని చేయాలంటే ప్రతి కణానికి అవయవానికి సరిపడా నీరు అందాలంటున్నారు. శరీరంలోని వ్యర్థాలను మూత్రం, చెమట, మల విసర్జన ద్వారా తొలగించడానికి నీరు సహాయపడుతుంది. శరీర ఉష్ణోగ్రతలను సాధారణ స్థాయిలో ఉంచడానికి నీరు దోహదపడుతుంది. కీళ్లకు కుషన్ లాంటి ప్రభావాన్ని అందించడంతో పాటు సున్నితమైన కణజాలాలను రక్షిస్తుంది. నోటిలో సరిపడా లాలాజలం ఉత్పత్తి కావడానికి నీటి అవసరం చాలా ఉంది. ఒబేసిటీని తగ్గించు కోవడానికీ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి మెరు గుపరచుకోవడానికి నీరు ఉపయోగ పడుతుందని ఓ పరిశోధనలో తేలింది.

**గుర్తుంచుకోండి :**

నీరు, ఆహారం, ఇతర పానీయాలు ద్వారా శరీరానికి ద్రవాలు అందాలి. శరీరానికి అవసరమైన నీటిలో 20 శాతం ఆహారం ద్వారానే అందుతుంది. కీర, పుచ్చకాయ వంటి వాటిలో గణనీయంగా నీరు ఉంటుంది. కాఫీ, టీలు రోజుకు 300 మి.గ్రా కన్నా ఎక్కువగా తీసుకుంటే స్వల్పస్థాయి డైయూరిటిక్ ప్రభావం తలెత్తుతుందని నిపుణులు అంటున్నారు. ఎనర్జీ డ్రింక్స్, శీతల పానీయాలు వల్ల పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదని, వాటిలో కెఫిన్, చక్కెర ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వీటితో పాటు మద్యం కూడా డైయూరిటిక్ ప్రభావాన్ని కలిగిస్తుందని, ఫలితంగా శరీరం ఎక్కువగా నీటిని కోల్పోతుందని చెబుతున్నారు. అందుకే సాధ్యమైనంత వరకు సాధారణ నీటిని తాగడానికే ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

**శరీరం చెప్పేస్తుంది :**

ఒక రోజుకు ఎంత పరిమాణంలో నీరు అవసరమన్నది వ్యక్తులను బట్టి మారుతుందని నిపుణులు అంటున్నారు. శారీరక శ్రమ, వాతావరణ పరిస్థితులు ఎంత నీరు తాగాలనేది నిర్ణయిస్తారని చెబుతున్నారు. ఏసీలో కూర్చొని పని చేస్తున్న వ్యక్తి కంటే ఎండలో పొలంలో శ్రమిస్తున్న రైతుకు ఎక్కువ నీళ్లు అవసరం అవుతాయి. తేమ, వేడితో కూడిన వాతావరణం, ఎత్తయిన ప్రదేశాల్లో నివసించే వారు, క్రీడాకారులు, ఇతరుల కంటే ఎక్కువగా నీరు అవసరం అవుతుంది. దాహం రూపంలో శరీరం అందించే సహజ సిద్ధ సంకేతాలను ఆలకించి, ఆ మేరకు నడుచుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



---



# పారాక్వాటేస్తోంది

- ప్రాణాలు తీస్తున్న గడ్డిమందు
- పారాక్వాట్ 10 మిల్లీ లీటర్లు తాగినా ప్రాణాలు హరీ..
- ఆత్మహత్యాయత్నం చేసుకున్న వారిలో ఈ మందు తాగిన వారే అధికం
- ఈ పెస్టిసైడ్ వల్ల ఉమ్మడి జిల్లాలో అనేక మంది మృతి
- ప్రాణాంతకమని భావించి రెండు నెలలు నిషేధించిన ప్రభుత్వం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**

పార్వాకాట్ డైక్లోరైడ్ మందు ప్రజల ఉసురు తీస్తోంది. దీనిని రైతులు పంట పొలాల్లో కలుపు మొక్కలను నివారించేందుకు వినియోగిస్తున్నారు. ఇది విచ్చలవిడిగా విక్రయిస్తుండటంతో రైతులు కూడా అదేస్థాయిలో తీసుకెళ్లి పిచికారి చేస్తున్నారు. అయితే ఈ మందు వాడే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని, పార్కిన్సన్స్ అనే వ్యాధి సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా క్షణికావేశంలో ఈ మందు తాగి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. దీంతో ఇది నాడి వ్యవస్థను దెబ్బతీయడంతో పాటు ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, చర్మం, కళ్లపై ప్రభావం పడుతుందని వైద్యులు అంటున్నారు. ఇది ఒక్క 10 మిల్లీ లీటర్లు తాగినా ప్రాణాలు దక్కే అవకాశం ఏమాత్రం ఉండదని, 95 నుంచి 98 శాతం మంది చికిత్స పొందుతూ చనిపోతున్నారని పేర్కొంటున్నారు. దీనికి విరుగుడు లేదని ఆ మందు డబ్బాపై కూడారాసి ఉంటుందని చెబుతున్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వారిలో గడ్డిమందు తాగిన వారే ఎక్కువగా ఉంటున్నారు. ఇటీవల కుంటాల మండలానికి చెందిన ఓ వివాహిత కుటుంబ కలహాల కారణంగా గడ్డిమందు తాగింది. ఇప్పటికీ ఆమె జీవచ్ఛవంలా జీవనం సాగిస్తోంది. ఇలా ఆత్మహత్య చేసుకున్న వారిలో గడ్డి మందు తాగిన వారే అధికంగా ఉంటున్నారు.

**ప్రభుత్వ నిషేధం...**

ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా వాడుతున్న ఈ గడ్డి మందును 50 దేశాల్లో నిషేధించారు. మన రాష్ట్రంలో నిషేధించకపోవడంతో రైతులు విచ్చలవిడిగా వాడుతున్నారు. దీని వలన ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్నాయని గ్రహించిన ప్రభుత్వం ఈ మందు విక్రయాలపై దృష్టి సారించింది. ఈ మందు అవసరం ఉన్నవాళ్లు వ్యవసాయాధికారులతో అనుమతి తీసుకొని చీటి తీసుకున్న తర్వాతనే ఇవ్వాలని నిర్ణయించారు. కానీ అది ఆచరణలో అమలు కావడం లేదు. తాజాగా ప్రభుత్వం ఈ మందును రెండు నెలల పాటు నిషేధించాలని అసెంబ్లీలో తీర్మానం చేసింది.



# సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

- ఈ నెల 6న పిప్రి గ్రామానికి ముఖ్యమంత్రి రాక
- హెలిప్యాడ్, సభా స్థలి పరిశీలన
- ఎండ తీవ్రత దృష్ట్యా షామియానాలు, తాగునీరు, ఐసీయూ అంబులెన్సులు సిద్ధం చేయాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- విధుల్లో ఉండే అధికారులకు గుర్తింపు కార్డులు
- ట్రాఫిక్ నియంత్రణపై ఎస్పీ సూచనలు



**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పిప్రి గ్రామంలో పర్యటించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఆరు నెలల్లో జిల్లాలో జరిగిన కార్యక్రమాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, సీఎం సభకు సుమారు 30 వేల నుండి 50 వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు డబుల్ బ్యారికేటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన మార్గాలు కల్పించాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం సభా ప్రాంగణం లోపలే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా షామియానాలు, నీడ ఏర్పాట్లు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఐసీయూ అంబులెన్సులతో పాటు అత్యవసర మందులతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరసయ్య, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏపిఓ యువరాజ్ మర్మాట్, ఆర్డీవో స్రవంతి, డిఎస్పీ జీవన్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇసుక అసురులపై కలెక్టర్ 'హరిత' విలయం



- రెబ్బెన మండలం రాంపూర్‌లో కలెక్టర్ హరిత ఆకస్మిక దాడి
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లు
- పీడీ యాక్ట్ చర్యలకు ఆదేశం
- ప్రభుత్వ సంపదను దోచుకుంటే ఉపేక్షించం
- అక్రమార్కులకు కలెక్టర్ వార్నింగ్

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లాలో అనుమతిలేని ఇసుక దందాలకు చెక్ పెట్టేందుకు జిల్లా కలెక్టర్ కె. హరిత స్వయంగా రంగంలోకి దిగారు. నదీ గర్భాన్ని కొల్లగొడుతున్న అక్రమార్కుల పాలిట సింహ స్వప్నంలా విరుచుకుపడ్డారు. బుధవారం రెబ్బెన మండలం రాంపూర్ శివారులో కలెక్టర్ జరిపిన మెరుపు తనిఖీలో జిల్లావ్యాప్తంగా కలకలం సృష్టించింది. కాగజ్‌నగర్ పెద్దవాగును అడ్డాగా చేసుకుని ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాను కలెక్టర్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాంపూర్ గ్రామం సమీపంలో వాగు నుండి ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఆమె స్వయంగా అడ్డుకున్నారు. అధికారుల కళ్లు గప్పి ఇసుకను తరలించవచ్చన్న ధీమాతో ఉన్న అక్రమార్కులకు కలెక్టర్ ఊహించని షాక్ ఇచ్చారు. ట్రాక్టర్లను పరిశీలించిన సమయంలో కనీసం అనుమతి పత్రాలు కూడా లేకపోవడంతో కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే ఆ వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి పర్యావరణాన్ని నాశనం చేసే ఇసుక మాఫియాను ఉపేక్షించే ప్రసక్తే లేదు, అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలపై పీడీ యాక్ట్ తరహాలో కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనకాడబోం అని జిల్లాలోని ప్రతి వా గుపై నిఘా ఉంచాం.. ఇకపై తనిఖీలు మరింత ఉధృతం చేస్తాం అని తెలిపారు. కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలోకి దిగి నిఘా పెట్ట డంతో జిల్లాలోని ఇసుక మాఫియా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కార్యాలయాల్లో కూర్చోవడం మాత్రమే కాదు, అక్రమాలను అరికట్టేం దుకు రోడ్ల పైకి వస్తామని ఆమె చేతల్లో చూపించడం, అధికారుల అండదండలతో సాగుతున్నాయో లేదా గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నాయో అన్న తేడా లేకుండా, అక్రమం కనిపిస్తే వేటు తప్పదని తేల్చి చెప్పారు. ప్రభుత్వ సంపదను కాపాడటంలో కలెక్టర్ చూపిన ఈదూకుడుపై సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఇసుక అసురుల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందో లేదో చూడాలి.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## అక్రమాలకు పాల్పడిన
# జీసీసీ ఉద్యోగి సస్పెన్షన్
## ఉత్తర్వులు జారీ చేసిన ఐటీడీఏ పీవో

**ఉట్నూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజన్ పరిధిలోని ఆదిలాబాద్ సొసైటీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రాథోడ్ గణేష్ ను సస్పెండ్ చేస్తూ ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మట్ తెలిపారు. తాంసి మండల కేంద్రంలోని జీసీసీ డి.ఆర్ డిపో ఇన్చార్జిగా ఉన్న రాథోడ్ గణేష్‌పై పలు ఆరోపణలు రావడంతో పాటు ఇటీవల పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీ చేయగా 6.63 క్వింటాళ్ల బియ్యం పక్కదారి పట్టినట్లు గుర్తించారు. ఈ మేరకు గణేష్ పై పౌరసరఫరాల చట్టం ప్రకారం, డిపో ను సీజ్ చేసి, 6ఏ కేసు నమోదు చేశారు. వీటిని తీవ్రంగా పరిగణించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ జీసీసీ సీనియర్ అసిస్టెంట్ రాథోడ్ గణేష్‌ను సస్పెండ్ చేస్తూ ఈ మేరకు ఆయన బుధవారం ఉత్తర్వులు ఆదేశాలు జారీ చేశారు.



## ఆధునిక యంత్రాలతో
# వ్యవసాయ పనులు సులువు
## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయ పనుల్లో ఆధునిక యంత్రాల వాడకం వల్ల వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో, సారంగాపూర్ మండలం కౌట్ల (బి) రైతు సంఘానికి 3 లక్షల 85 వేల సబ్సిడీతో మంజూరైన డ్రోన్, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ పనుల్లో ఆధునిక వ్యవసాయ పనిముట్లు భాగస్వామ్యం చేయడం వల్ల రైతులు ఎంతో లాభం పొందుతారని, పనులు అన్ని తక్కువ కాలంలో, తక్కువ శ్రమతో పూర్తవుతాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతుకు సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. మరింతమంది రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పర్యావరణ చర్యల పరిశీలన

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 1 (ప్రభాత సమాచారం)**
శ్రీరాంపూర్ ఏరియాలో తీసుకుం టున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అధికారులు పరిశీలించారు. బుధవారం ఆ శాఖ సలహాదారు తరుణ్ కత్తుల పర్యావరణ అధికారులు, ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్తో కలిసి పరిశీలన చేశారు. ఏరియాలోని ఆర్కే 6, ఎస్సార్పీ 3, ఐకే 1ఏ గని పరిసర ప్రాంతాలు, కృష్ణ కాలనీ, శ్రీరాంపూర్ ఏరియాలోని మైదానాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, సోలార్ ల్యాంప్లు, ట్రావెలింగ్ రోడ్లు, వాటి పక్కన పెరిగిన ప్లాంటేషన్, కాలనీల్లోని కాలనీల్లోని పార్కులు, ఇంకుడుగుంతలు సందర్శించారు. గను లపై ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేసి పర్యావరణ పరిర క్షణ చర్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీఎం కార్యాలయంలో అధికారులు శ్రీరాంపూర్ ఏరియాలో పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకుంటున్న అన్ని చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు అధికారి ఏవీ రెడ్డి పాల్గొన్నారు.